batukammanews.com
TEL/2019/78873

బతుకమ్మ

4 నవంబర్ 2026
బుధవారం

తాజా వార్తల సద్దిమూట

మాధవ్‌నగర్ ఆర్ఓబీకి
రూ.101.80 కోట్ల ఆమోదం

రెండేళ్లుగా పెండింగ్‌లో ఉన్న అదనపు
నిధుల మంజూరుకు నిరంతర పోరాటం ఫలించింది
ఎంపీ ధర్మపురి అర్వింద్

2 లో



కబ్జాల నుంచి
బ్రహ్మణకుంటకు విముక్తి

- చెరువు వద్ద మూడు శాఖల సర్వే
- 31 ఎకరాల 11 గుంటలకు హద్దుల గుర్తింపు
- ప్లాట్లు ప్లాట్లుగా విక్రయించిన వైనం వెలుగులోకి
- శిఖం భూమిలో దందా పై ఫిర్యాదుల నేపథ్యంలో కదిలిన యంత్రాంగం



నిజామాబాద్ నగరంలో గొలుసు కట్టు చెరువులకు రక్షణ లేకుండా పోయింది. ప్రధానంగా నిజామాబాద్ నగరానికి ఎగువ భాగంలో ఉన్న అటవీ ప్రాంతం నుంచి వచ్చే వర్షపు నీటిని ఒడిసిపట్టి గొలుసు కట్టు చెరువుల ద్వారా జరిగే సాగుకు ముప్పు ఏర్పడింది. ఎందుకంటే నిజామాబాద్ నగరం చుట్టూరా వెలిసిన కబ్జాల కారణంగా చెరువులు అన్యక్రాంతమయ్యాయి. ప్రధానంగా రఘునాథ చెరువుపైన ఉన్న బ్రహ్మణకుంట, బొందెం చెరువులు కబ్జాకు గురయ్యాయి. బొందెం చెరువు కబ్జాల ను 2024 ఆగస్టులో తొలగించి అక్రమణలను కూల్చి వేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పడిన తర్వాత తొలిసారి హైడ్రా తరహాలో మూడు శాఖలు పోలీసుల పహారాలో ఆక్రమణలను తొలగించి అక్రమార్కులపై కేసులు నమోదు చేశారు. తర్వాత బ్రహ్మణకుంట చెరువుపై కబ్జాదారుల కన్నుపడడంతో గత కొన్ని రోజులుగా ఫిర్యాదులు వెల్లువెత్తాయి. ప్రధానంగా బ్రహ్మణకుంట కింద నందిగుట్ట ప్రాంతంలో రఘునాథ చెరువుపైన సాగుకు బ్రహ్మణకుంటనే ఆధారం.


2 లో

– నిజామాబాద్, బతుకమ్మ

స్వీట్ల తయారీ కేంద్రాలపై
ఫుడ్ సేఫ్టీ దాడులు



నిజామాబాద్ నగరంలోని పలు స్వీట్లు, కారా, ఐస్ క్రీం తయారి కేంద్రాలపై తెలంగాణ ఫుడ్ సేఫ్టీ అధికారులు మంగళవారం దాడులు నిర్వహించారు. ఆహార భద్రతా విభాగం ఆధ్వర్యంలో 14 బృందాలుగా ఏర్పడి అధికారులు నగరం లోని వివిధ ప్రాంతాల్లో విస్తృత తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో పలు తయారి కేంద్రాలు అపరిశుభ్రంగా ఉన్నట్లు గుర్తించగా, మరి కొన్ని కేంద్రాల్లో ఎలుకలు, ఈగలు, ఇతర పురుగులు విచ్చలవిడిగా తిరుగడం పై ఆశ్చర్యం వ్యక్తం చేశారు. పలు తయారీ కేంద్రాలలో కనీస ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్స్ అథారిటీ ఆఫ్ ఇండియా లైసెన్స్ లేకుండానే నడుపుతున్నట్లు అధికారులు నిర్ధారించారు. పరిశుభ్రత ప్రమాణాలు పాటించని కేంద్రాలకు నోటీసులు జారీ చేయగా, నిబంధనలు ఉల్లంఘించిన కేంద్రాలను మూసివేయించారు. ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడితే



సహించేది లేదని, ఆహార భద్రత నిబంధనలు పాటించని వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఫుడు సేఫ్టీ అధికారులు హెచ్చరించారు.

– నిజామాబాద్ సిటీ, బతుకమ్మ

ఫర్టిలైజర్ షాప్ నిర్వహణ
సవ్యంగా జరగాలని లంచం ఇవ్వాల్సిందే..

రూ.20 వేల లంచం తీసుకుంటూ
ఏసీబీకి చిక్కిన అగ్రీకల్చర్ ఎఓ

3 లో

అర్వింద్ పట్టుదలతోనే
ఆర్వోబికి నిధులు

ఆర్వోబి వద్ద ఎంపీ అర్వింద్ ఫ్లెక్సీకి క్షీరాభిషేకం

నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి పట్టుదలతోనే మాదవనగర్ ఆర్ వోజికి నిధులు వచ్చాయని బిజేపీ మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ ప్రమోద్ కుమార్ అన్నారు.

2 లో



– నిజామాబాద్ రూరల్, బతుకమ్మ

మేడిగడ్డ బ్యారేజ్ చెక్కుచెదరలేదు

- మేడిగడ్డ బ్యారేజి పరిశీలించిన ఉమ్మడి జిల్లా బీఆర్ఎస్ నాయకులు
- గోదావరి జలాలను ఎత్తిపోసి ఎస్సారెస్పీ, నిజాం సాగర్ ప్రాజెక్టులను నింపాలి

2 లో

మేడిగడ్డ బ్యారేజ్ కొట్టుకుపోయిందని, కూలిపోయిందని కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తోన్న ప్రచారం పూర్తిగా పచ్చి అబద్ధమని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, మాజీ ఆల్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్, మాజీ విప్ గంప గోవర్ధన్, మాజీ ఎమ్మెల్యేలు జీవన్ రెడ్డి, బిగాల గణేష్ గుప్తా, జాజాల సురేందర్, హన్మంత్ షిండే,పుట్టమధు , విఠల్ రావు, షేక్ ముజీబుద్దీన్ లు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.



– కాళేశ్వరం, బతుకమ్మ

మాధవ్‌నగర్ ఆర్ఓబీకి
రూ.101.80 కోట్ల ఆమోదం

నిజామాబాద్ , బతుకమ్మ : నిజామాబాద్ ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న మాధవ్ నగర్ రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్ఓబీ) నిర్మాణానికి సంబంధించి తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. డిచ్‌పల్లి--నిజామాబాద్ రైల్వే స్టేషన్ల మధ్య లెవెల్ క్రాసింగ్ నంబర్ 193 వద్ద నాలుగు వరుసల ఆర్ఓబీ నిర్మాణానికి రూ.101.80 కోట్లతో సవరించిన పరిపాలనా అనుమతులు మంజూరు చేస్తూ నవంబర్ 2, 2026న జీవో.ఆర్.టి.నంబర్.568 జారీ చేసింది. గతంలో రూ.93.12 కోట్లుగా ఉన్న ప్రాజెక్టు వ్యయాన్ని రూ.101.80 కోట్లకు పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం ద్వారా అదనపు నిధుల అనుమతులకు మార్గం సుగమమైంది. ఈ ప్రాజెక్టుకు సంబంధించి గత రెండేళ్లుగా అదనపు నిధుల మంజూరు, సవరించిన అంచనాలకు సంబంధించిన పరిపాలనా అనుమతులు పెండింగ్‌లో ఉండటంతో నిర్మాణ పనులు ఆశించిన వేగంతో ముందుకు సాగలేదు. ఈ సమస్యను పరిష్కరించేందుకు ఎంపీ ధర్మపురి అర్వింద్ పలుమార్లు రాష్ట్ర ప్రభుత్వానికి, సంబంధిత మంత్రులకు విజ్ఞప్తులు చేశారు. గతంలో రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని కూడా కలిసి అదనపు నిధుల అవసరాన్ని వివరించారు.వెంటనే స్పందించిన కోమటిరెడ్డి ఫైల్ ని క్లియర్ చేసి ఆర్థిక శాఖకి పంపారు. ఆర్థిక శాఖలో రెండేళ్లుగా ఫైల్ క్లియర్ కాకపోవడంతో ప్రజల ఇబ్బందులను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు అక్టోబర్ 27న మాధవ్ నగర్ ఆర్ఓబీ వద్ద ఎంపీ అర్వింద్ ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆర్ఓబీ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలంటూ ఎంపీ స్వయంగా భిక్షాటన కార్యక్రమం చేపట్టి ప్రజలు, నాయకులు, వాహనదారుల నుంచి విరాళాలు సేకరించారు. ప్రజల సమస్య పరిష్కారం కోసం ప్రజాప్రతినిధిగా తాను ఎంతవరకైనా వెళ్లడానికి సిద్ధమనే సందేశాన్ని ఈ వినూత్న నిరసన ద్వారా తెలియజేశారు. అనంతరం అక్టోబర్ 29న హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కను కలిసి మాధవ్ నగర్ ఆర్ఓబీకి సంబంధించిన రూ.8.68 కోట్ల అదనపు నిధులకు ఆర్థిక, పరిపాలనా అనుమతులు మంజూరు చేయాలని ఎంపీ అర్వింద్ విజ్ఞప్తి చేశారు. దీనిపై ఉప ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని, సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరినట్లు ఎంపీ తెలిపారు.అక్టోబర్ 31న నిజామాబాద్ కలెక్టరేట్‌లో నిర్వహించిన జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశంలో కూడా మాధవ్ నగర్, అర్సపల్లి ఆర్ఓబీ నిర్మాణాల పురోగతిని ఎంపీ సమీక్షించారు. పనుల్లో జరుగుతున్న జాప్యంపై అధికారులను ప్రశ్నిస్తూ, నిర్దేశిత మైలురాళ్ల ప్రకారం పనులు వేగవంతం చేసి రానున్న నాలుగైదు నెలల్లో ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. ఈ వరుస ప్రయత్నాలు, రాష్ట్ర ప్రభుత్వంతో జరిపిన చర్చలు, ప్రజా నిరసనల నేపథ్యంలో నవంబర్ 2న ప్రభుత్వం సవరించిన పరిపాలనా అనుమతులు జారీ చేయడం సంతోషకరమైన పరిణామమని ఎంపీ అర్వింద్ పేర్కొన్నారు. దీనికి సహకరించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకి, ఆర్ అండ్ బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి ఎంపీ అర్వింద్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిరంతర కృషి

మాధవ్ నగర్ ఆర్ఓబీ పూర్తయితే నిజామాబాద్ నగరంతో పాటు డిచ్‌పల్లి, చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు గణనీయంగా తగ్గుతాయని, విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు, అత్యవసర వైద్య సేవల కోసం ప్రయాణించే వారికి ఎంతో ఉపశమనం కలుగుతుందని ఎంపీ తెలిపారు. ప్రభుత్వం సవరించిన అనుమతులు మంజూరు చేసిన నేపథ్యంలో సంబంధిత శాఖల అధికారులు ఇకపై ఎలాంటి జాప్యం లేకుండా పనులను వేగవంతం చేయాలని, నిర్ణీత గడువులోగా ఆర్ఓబీ నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఎంపీ ధర్మపురి అర్వింద్ కోరారు.

కబ్జాల నుంచి బ్రహ్మణకుంటకు విముక్తి

గత ప్రభుత్వ హయంలో బీఆర్ఎస్ మద్దతు ఉన్న ఓ మత పెద్ద చేరబట్టాడు. స్థానికంగా ఉన్న 20 ఎకరాల్లో వాయిదా పద్ధతిలో ప్లాట్లు విక్రయిస్తున్నట్లు చాలా మందికి అంటగట్టాడు. చెరువు శిఖం భూమిలో వెంచర్ కారణంగా వర్షాకాలం ఎఫ్ టిఎల్ లో ఆ ప్లాట్లు మునిగిపోయాయి. ఇటీవల అక్కడ కబ్జాలు వెలుగు చూస్తుండడంతో కొందరు జిల్లా కలెక్టర్ కు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. జిల్లా కలెక్టర్ కు ప్రజావాణిలో ఫిర్యాదు చేయడంతో స్థానిక దక్షిణ మండల తహసీల్దార్, నీటి పారుదల శాఖాధికారులతో కలిసి బ్రహ్మణకుంట చెరువు విస్తీర్ణంపై సర్వేకు నిర్ణయించారు. బీఆర్ఎస్ హయంలోనే బ్రహ్మణకుంట చెరువుకు మిషన్ కాకతీయ పథకం కింద డెవలప్ మెంట్ చేసిన దాఖలాలు ఉన్నాయి. దాంతో నీటి పారుదల శాఖ వద్ద ఉన్న రికార్డుల ప్రకారం నీటి పారుదల శాఖ, రెవెన్యూ, ల్యాండ్ సర్వే అధికారులు మంగళవారం జాయింట్ సర్వే నిర్వహించారు. చెరువు ప్రధాన కట్ట నుంచి మొదలుకుని దాని విస్తీర్ణాన్ని లెక్కించారు. చెరువు శిఖంతో కలిపి 31 ఎకరాల 11 గుంటల భూమిగా నిర్ధారించి హద్దులు పాతారు. సంబంధిత మ్యాప్ ప్రకారం ఉన్న భూమికి సరిహద్దులను నిర్ణయించారు. స్థానికంగా రెవెన్యూ, నీటి పారుదల శాఖ అధికారుల వద్ద ఉన్న రికార్డుల ప్రకారం అధికారుల ఆదేశాను సారం సర్వే చేపట్టినట్లు తెలిపారు. గతంలోని మాదిరిగా కాకుండా బౌండరీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చుట్టురా కబ్జాలు కాకుండా కందకాన్ని తవ్వే ప్రయత్నాలు చేస్తామని నీటి పారుదల శాఖ ఎఈఈ సంతోష్ కుమార్ తెలిపారు. బ్రహ్మణకుంట చెరువుపై జరిగిన ప్లాట్ల దందా వ్యవహారమే సర్వేకు కారణమని విషయం అందరికీ తెల్సిందే. గత ప్రభుత్వ హయంలో మతపెద్ద ముసుగులో కొందరు చెరువు శిఖం భూమిలో వెంచర్ ను ఏర్పాటు చేసి హద్దురాళ్ళను పాతారు. అంతేగాకుండా ఏకంగా రిజిస్ట్రేషన్ కూడా చేయించి విక్రయించినట్లు సమాచారం. ఇటీవల స్థానికంగా ఉన్న లీడర్లు మరోసారి కబ్జాకు యత్నిస్తుండడం వివాదంగా మారింది. రెండు నెలల క్రితమే సర్వే చేయాల్సి ఉండగా గవర్నర్ పర్యటన నేపథ్యంలో వాయిదా పడింది. మంగళవారం సర్వే చేయించడంతో ఆక్రమార్కులు స్థానికంగానే తచ్చాడుతూ కబ్జాలను ఎలా రక్షించుకోవాలనే ప్రయత్నాలు చేయడం విశేషం. నీటి పారుదల శాఖ, రెవెన్యూ, ల్యాండ్ సర్వే అధికారులు సర్వే చేసిన అనంతరం శిఖం భూమి కాకుండా మిగిలిన భూములను చరబట్టే ప్రయత్నాలు ముమ్మరం అయ్యాయి. ఎందుకంటే తమకు కేవలం చెరువు సరిహద్దులను గుర్తించే వరకే తమ బాధ్యత అని, మిగిలిన భూముల వ్యవహారం తెలియదన్నట్లు అధికారులు వ్యవహరిస్తున్నారు. ప్రధానంగా కొందరు అక్కడ ప్లాట్ల దందా చేసే వారు శిఖం భూముల తర్వాత ఉన్న ఎఫ్ టిఎల్ అనంతరం ఉన్న భూములను చెరబట్టేందుకు లైన్ క్లియర్ అయింది. దాదాపు రిజర్వు అటవీ ప్రాంతానికి ఆనుకుని ఉన్న చెక్ డ్యాంలను ఇది వరకే అక్రమార్కులు కూల్చివేశారు. ఇప్పుడు అక్కడ శిఖం భూమి కాదని మిగిలిన భూముల్లో రియల్ దందాకు తెర లేపే అవకాశం ఏర్పడింది.

అర్వింద్ పట్టుదలతోనే ఆర్వోబికి నిధులు

మాదవనగర్ ఆర్వోబికి నిధుల విడుదలకు అడ్మిన్ స్టేషన్ అనుమతులు మంజూరు అయిన నేపథ్యంలో బీజేపీ నాయకులు సంబరాలు నిర్వహించారు.మంగళవారం ఆర్వోబి వద్ద ఎంపీ అర్వింద్ ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ నిజామాబాద్ నగరానికి ఇబ్బందికరంగా ఉన్న మాదవనగర్ రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి ఎంపీ అర్వింద్ కంకణం కట్టుకున్నాడని తెలిపారు. ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం నిధుల కోసం పట్టుబట్టి ప్రభుత్వం విడుదల చేయించడంలో ఆయన పట్టుదల ఎంతో ఉందన్నారు. ఇప్పటి వరకు రెండుసార్లు మాదవనగర్ ఆర్వోబి వద్ద నిధుల కోసం బీజేపీ ఆందోళన చేసినప్పుడే నిధుల విడుదల జరిగిందని గుర్తు చేశారు. ఇటీవల ఆర్వోబి వద్ద బీజేపీ నాయకత్వం అంతా ఆందోళన చేయడంతోనే ఈరోజు పరిపాలనపరమైన అనుమతులను జారీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ నరేష్, ఎర్రం సుధీర్, బీజేపీ నాయకులు చిరంజీవి తదితరులున్నారు.

మేడిగడ్డ బ్యారేజ్ చెక్కుచెదరలేదు



ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో సాగునీరు అందక ఎండిపోతున్న పంటలను, రైతుల గోసను స్వయంగా చూసిన ఉమ్మడి జిల్లా బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు మొదట కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని ప్రాణహిత--గోదావరి సంగమ ప్రాంతాన్ని, సిరోంచ, కాళేశ్వరం మధ్య గోదావరి బ్రిడ్జ్ వద్ద ఉన్న నీటి ప్రవాహాన్ని, కన్నెపల్లి పంప్‌హౌస్ ప్రాంతాన్ని పరిశీలించి తదనంతరం నేరుగా మేడిగడ్డ బ్యారేజీని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మెడిగడ్డ బ్యారేజ్ వద్ద గోదావరి నీటి ప్రవాహాన్ని పరిశీలించిన అనంతరం బ్యారేజ్ పైకి వాహనాలు వెళ్లకుండా పోలీసులు అడ్డుకోవడంతో కాసేపు వారితో వాగ్వివాదానికి దిగారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ మేడిగడ్డ బ్యారేజ్ మొత్తం 85 పిల్లర్లతో నిటారుగా చెక్కుచెదరకుండా నిలబడి ఉన్న వాస్తవాన్ని స్వయంగా మీడియా కెమెరాల సాక్షిగా ప్రజలందరూ గమనించవచ్చని పేర్కొన్నారు. గత మూడు వర్షాకాలాల్లో సంభవించిన భారీ వరదలు, లక్షలాది క్యూసెక్కుల ప్రవాహాన్ని తట్టుకొని నిలబడిన ఈ బ్యారేజీలో ఒక్క పిల్లర్ కూడా కొట్టుకుపోలేదని స్పష్టం చేశారు. కేవలం రెండు మూడు పిల్లర్లకు చిన్నపాటి మరమ్మతులు అవసరమైతే, వాటిని మూడేళ్లుగా బాగుచేయడం చేతగాని కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రాజెక్టు మొత్తం కూలిపోయిందంటూ దుష్ప్రచారం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుత కరువు పరిస్థితుల్లోనూ మేడిగడ్డ వద్ద దాదాపు 22,000 క్యూసెక్కుల ప్రవాహం (రోజుకు సుమారు 2 టీఎంసీల మేర నీరు) వృథాగా దిగువకు తరలిపోతోందని ప్రశాంత్ రెడ్డి తెలిపారు. కన్నెపల్లి పంపులను ఆన్ చేసి ఆ నీటిని ఎత్తిపోస్తే ఎస్సారెస్పీ (ఎస్సార్), నిజాంసాగర్ సహా మిడ్ మానేరు, మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్, రంగనాయక సాగర్ వంటి రిజర్వాయర్లన్నింటినీ నింపవచ్చని వివరించారు. రోజుకు ఒక టీఎంసీ చొప్పున 90 రోజులు నీటిని ఎత్తిపోస్తే ఎస్సారెస్పీ ప్రాజెక్టును పూర్తిగా నింపవచ్చని, రోజుకు అర టీఎంసీ చొప్పున నెలన్నర రోజులు పంపింగ్ చేస్తే 18 టీఎంసీల సామర్థ్యం గల నిజాంసాగర్‌ను పూర్తిగా నింపే అవకాశముందని గుర్తుచేశారు. నీరు లేక గుత్ప, అలీసాగర్, చౌట్‌పల్లి హన్మంత్‌రెడ్డి, నవాబు, వేంపల్లి, సారంగాపూర్, మెంట్రాజ్ పల్లి లిఫ్టుల కింద, నిజాంసాగర్ ఆయకట్టు కింద లక్షలాది ఎకరాల పంటలు ఎండుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం దున్నపోతు మీద వాన పడ్డట్టు వ్యవహరిస్తోందని మండిపడ్డారు. గోదావరి జలాలను ఎత్తిపోసి చెరువులు, రిజర్వాయర్లు నింపితే కేసీఆర్ కి ఎక్కడ మంచి పేరు వస్తుందోనన్న ద్వేషపూరితమైన దుర్బుద్ధితోనే కాంగ్రెస్ ప్రభుత్వం నీటిని ఎత్తిపోయకుండా సముద్రం పాలు చేస్తోందని ఆరోపించారు. ఇక్కడ నీటిని దిగువకు వదిలేస్తుంటే, చంద్రబాబు నాయుడు ఆ నీటిని వందల కిలోమీటర్ల దూరంలో ఉన్న కుప్పం వరకు తరలించుకుపోతున్నారని, కానీ తెలంగాణలో పక్కనే ఉన్న ప్రాజెక్టులకు మాత్రం ఈ ప్రభుత్వం నీరివ్వడం లేదని దుయ్యబట్టారు. తుమ్మిడిహెట్టి వద్ద ప్రస్తుతం కేవలం 4,000 క్యూసెక్కుల ప్రవాహం మాత్రమే ఉంటే, మేడిగడ్డ వద్ద 22,000 క్యూసెక్కుల నీరు అందుబాటులో ఉన్నప్పటికీ, అక్కడ ప్రాజెక్టు కడతామని చెప్పడం ప్రజలను మోసగించే సరికొత్త డ్రామా అని కొట్టిపారేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం తన రాక్షస వైఖరిని, దుర్బుద్ధిని విడనాడి, ఇప్పటికైనా తక్షణమే మోటార్లు ఆన్ చేసి వృథాగా పోతున్న నీటిని ప్రాజెక్టులకు ఎత్తిపోయాలని డిమాండ్ చేశారు.

నగరాల్లో తీవ్రమవుతున్న వాయు కాలుష్యం..
జాగ్రత్తలు తప్పనిసరి అంటున్న నిపుణులు..



ముంబై నగరంలో వాయు కాలుష్యం తీవ్రత ఇటీవల పెరిగి, ఢిల్లీ స్థాయిలను కూడా దాటడం ఆందోళన కలిగిస్తోంది. ఇటీవల ముంబైలో గాలి నాణ్యత సూచీ (ఏక్యూఐ) 322కు చేరింది. ఇది అత్యంత అధ్వాన్నమైన గాలి నాణ్యత విభాగంలోకి వస్తుంది. అదే సమయంలో ఢిల్లీలో ఏక్యూఐ 176గా నమోదైంది.

నగరాల్లో తీవ్రమవుతున్న వాయు కాలుష్యం.. జాగ్రత్తలు తప్పనిసరి అంటున్న నిపుణులు..

। ముంబై నగరంలో వాయు కాలుష్యం తీవ్రత ఇటీవల పెరిగి, ఢిల్లీ స్థాయిలను కూడా దాటడం ఆందోళన కలిగిస్తోంది. ఇటీవల ముంబైలో గాలి నాణ్యత సూచీ (ఏక్యూఐ) 322కు చేరింది. ఇది అత్యంత అధ్వాన్నమైన గాలి నాణ్యత విభాగంలోకి వస్తుంది. అదే సమయంలో ఢిల్లీలో ఏక్యూఐ 176గా నమోదైంది. సముద్ర తీర ప్రాంతంలో ఉండడం, సముద్రపు గాలులు వీయడం వల్ల ముంబైలో కాలుష్యం తక్కువగా ఉంటుందనే అభిప్రాయం ఉన్నప్పటికీ, తాజా పరిస్థితులు ఆ అంచనాలను మార్చుతున్నాయి. వర్షాకాలం ముగిసిన తర్వాత వాతావరణం పొడిగా మారడం, నిర్మాణ పనులు, రోడ్లపై దుమ్ము, గాలుల వేగం తగ్గడం వంటి కారణాలతో కాలుష్య కారకాలు గాలిలోనే పేరుకుపోతున్నాయి. కలుషిత గాలిని పీల్చడం వల్ల ఆస్తమా తీవ్రత పెరగడం, గుండె, ఊపిరితిత్తుల సమస్యలు అధికమవడం వంటి ఆరోగ్య ప్రమాదాలు ఉన్నాయి.

కారణాలు ఏమిటి..

ముంబైలో కాలుష్యం పెరగడానికి పలు కారణాలు ఉన్నాయి. నిర్మాణ పనులు, భవనాల కూల్చివేతలు, రోడ్లపై పేరుకుపోయిన దుమ్ము వల్ల గాలిలో సూక్ష్మ ధూళికణాలు పెరుగుతున్నాయి. వాహనాల రద్దీ, పెట్రోల్, డీజిల్ వాహనాల నుంచి వెలువడే పొగ, పరిశ్రమల నుంచి విడుదలయ్యే కాలుష్య ఉద్గారాలు కూడా గాలి నాణ్యతను దెబ్బతీస్తున్నాయి. బాణసంచా కాల్చడం, చెత్తను బహిరంగంగా తగులబెట్టడం వల్ల హానికరమైన పొగ, ధూళికణాలు గాలిలో కలుస్తున్నాయి. గాలుల వేగం తగ్గినప్పుడు కాలుష్య కారకాలు భూమికి దగ్గరగా నిలిచిపోతాయి. వర్షాకాలం తర్వాత పొడి వాతావరణం కారణంగా దుమ్ము ఎక్కువసేపు గాలిలో తేలియాడుతుంది. ఎల్‌నినో ప్రభావంతో గాలుల వేగం, కాలుష్య కారకాల వ్యాప్తిలో మార్పులు వచ్చి పరిస్థితి మరింత దిగజారే అవకాశం ఉందని కొన్ని నివేదికలు పేర్కొన్నాయి. అయితే ఒక్కో కారణం ఎంతవరకు ప్రభావం చూపుతోందో తెలుసుకోవడానికి మరింత పరిశీలన అవసరం.

ఎలాంటి అనారోగ్యాలు వస్తాయి..

వాయు కాలుష్యంలో ప్రధానంగా పీఎం 2.5 వంటి అతి సూక్ష్మ ధూళికణాలు ప్రమాదకరమైనవి. ఇవి ఊపిరితిత్తుల్లోకి లోతుగా చొచ్చుకుపోవడంతోపాటు, కొన్ని సందర్భాల్లో రక్తప్రవాహంలోకి కూడా చేరుతాయి. కలుషిత గాలిని పీల్చడం వల్ల దగ్గు, గొంతులో మంట, పిల్లికూతలు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు కలుగుతాయి. ఆస్తమా ఉన్నవారిలో సమస్యలు తీవ్రమవుతాయి. గుండెపై ఒత్తిడి పెరిగి గుండెపోటు, పక్షవాతం వచ్చే ప్రమాదం కూడా అధికమవుతుంది. పిల్లలు, వృద్ధులు, గర్భిణులు, గుండె లేదా ఊపిరితిత్తుల సమస్యలతో బాధపడేవారు మరింత జాగ్రత్తగా ఉండాలి. పిల్లల్లో ఊపిరితిత్తులు ఇంకా అభివృద్ధి చెందుతున్న దశలో ఉండడంతో కాలుష్యం ప్రభావం ఎక్కువగా ఉంటుంది. దీర్ఘకాలం కలుషిత గాలికి గురికావడం వల్ల దీర్ఘకాలిక శ్వాసకోశ వ్యాధులు, ఊపిరితిత్తుల క్యాన్సర్ ముప్పు పెరుగుతుందని ప్రపంచ ఆరోగ్య సంస్థ హెచ్చరిస్తోంది.

ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా ఎంకేఎఫ్ ట్రస్ట్

రూ.50,000 ఆర్థిక సహాయం అందజేత.

భీమ్ గల్, బతుకమ్మ :కష్టకాలంలో ఆపన్నులకు అండగా నిలవడం, నిరుపేద కుటుంబాలకు భరోసా కల్పించడం, ఆపదలో ఉన్నవారికి చేతనైన సహాయం చేయడమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకొన్న ఎం కె ఎఫ్ ట్రస్ట్ ఓ అనారోగ్య భాధితురాలికి ఆర్థిక భరోసానిచ్చింది. సేవే లక్ష్యం... మానవత్వమే మార్గం... ఒకరి కష్టంలో తోడుగా నిలవడమే నిజమైన సేవ అని మండలంలోని పురాంపేట్ గ్రామానికి



చెందిన మగ్గిడి గణేష్ కుమార్తెకు ఆర్థిక సహాయాన్ని అందించింది. హైదరాబాద్‌లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నేపథ్యంలో వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి నేపథ్యంలో అండగా నిలుస్తూ ఎంకేఎఫ్ ట్రస్టు తన వంతుగా రూ. 50,000 ఆర్థిక సహాయాన్ని అందించింది. ఈ ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కును కౌన్సిలర్ నీలాం రవి చేతుల మీదుగా బాధిత కుటుంబానికి అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంకేఎఫ్ ట్రస్టు ఫౌండర్ రవితేజ పటేల్, ట్రస్టు సభ్యులు మనీష్, కర్క అజయ్,కాశర్ల భార్గవ్,కర్నే నరేష్ పాల్గొన్నారు.

గ్రామ సంఘ భవన నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చెయ్యాలి



ఎంపీడీఓ సంతోష్ కుమార్

భీమ్ గల్, బతుకమ్మ :రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న గ్రామ సంఘ భవన నిర్మాణం పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీడీఓ సంతోష్ కుమార్ సూచించారు. మంగళవారం మండలంలోని దేవక్కపేట గ్రామంలో రూ. 10 లక్షలతో నిర్మిస్తున్న గ్రామ సంఘం మహిళా వి. హో నూతన భవన నిర్మాణం పనులకు ఎంపీడీఓ గంగుల సంతోష్ కుమార్ భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ భవనానికి స్వచ్ఛభారత్ నిధులతో రూ . 1.50 లక్షలతో మరుగుదొడ్ల



నిర్మాణానికి మంజూరు ఇస్తామని తెలిపారు.మహిళలు ఆర్థిక అభివృద్ధి తోపాటు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఇంకుడు గుంతల నిర్మాణము లో ప్రధాన భూమిక వహించాలని ఆయన కోరారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కొత్తగా 7 గురుకి మంజూరు కాగా మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పూజ అజయ్, ఉప సర్పంచ్, ఏపీవో జీ నర్సయ్య, సీసీ ఐకెపీ రఘు, టీ. ఏ గణేష్, పంచాయతీ కార్యదర్శి అజయ్, గ్రామపంచాయతీ పాలకవర్గం, గ్రామ సంఘం మహిళలు గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

వర్ని ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన పోచారం

వైద్య సేవలపై ఆరా

మెరుగైన సదుపాయాలు కల్పించాలని అధికారులకు సూచన.

బాన్సువాడ, బతుకమ్మ : వర్ని మండల కేంద్రంలోని 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను స్వయంగా కలిసి వారికి అందుతున్న వైద్య సేవలు, వైద్య సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. రోగులకు అందుతున్న చికిత్సపై వైద్యులను ఆరా తీశారు. అనంతరం డీసీహెచ్ఓ శ్రీనివాస్ ప్రసాద్‌తో మాట్లాడి ఆసుపత్రిలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న వైద్య సిబ్బంది





వివరాలు, అవసరమైన సిబ్బంది నియామకం, వైద్య పరికరాల ఏర్పాటు, ఇతర మౌలిక సదుపాయాల కల్పనపై చర్చించారు.ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేద, మధ్యతరగతి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులకు సూచించారు. ఆసుపత్రిలో వైద్య సేవల నాణ్యతను మరింత మెరుగుపరిచేందుకు కృషి చేయాలని తెలిపారు.

పెండింగ్‌లో ఉన్న బీటీ రోడ్డు పనులపై ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి

కాంట్రాక్టుల రద్దు, రీ-టెండరింగ్‌కు విజ్ఞప్తి!

పంచాయతీరాజ్ ఇంజనీర్ ఇన్ చీఫ్ జగదీశ్వర్ ని కలిసిన ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్

ఎల్లారెడ్డి, బతుకమ్మ : ఎల్లారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే మదన్ మోహన్ మంగళవారం పంచాయతీరాజ్ ఇంజనీర్ ఇన్ చీఫ్ జగదీశ్వర్ ని కలిసి నియోజకవర్గంలో సీఆర్ఆర్, ఎంఆర్ఆర్, నిధుల ద్వారా చేపట్టాల్సిన బీటీ రోడ్ల నిర్మాణ పనులపై సమగ్రంగా చర్చించారు. రోడ్ల నిర్మాణానికి ఇప్పటికే నిధులు మంజూరై, కాంట్రాక్టర్లు అగ్రిమెంట్లు చేసుకుని 4--5 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ, ఇప్పటివరకు పనులు ప్రారంభించకపోవడంపై ఎమ్మెల్యే తీవ్రంగా స్పందించారు.

ప్రజలకు అవసరమైన రోడ్ల నిర్మాణ పనులను సంవత్సరాల తరబడి పెండింగ్‌లో ఉంచడం వల్ల గ్రామీణ ప్రజలు, రైతులు, విద్యార్థులు, ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టికి తీసుకెళ్లారు. నాగిరెడ్డిపేట మండలం గొల్లలింగాల, రాఘవపల్లి, ఎర్రారం, ఆత్మకూరు, ఉ బొల్లారం మీదుగా జప్తి జానకంపల్లి రోడ్డు, తాండూర్ నుంచి మసానిపల్లి రోడ్డు, వాడి మీదుగా చినూర్ రోడ్డు పనులు, సదాశివనగర్ మండలం ఉత్నూర్ నుంచి తుక్కోజివాడి మీదుగా భూమ్‌పల్లి రోడ్డు, ఎన్ హెచ్-44 నుంచి ధర్మారావుపేట మీదుగా అమర్లబండ రోడ్డు, ఎల్లారెడ్డి మండలం వెల్లుట్ల మీదుగా తిమ్మారెడ్డి రోడ్డు, గాంధారి మండలం గాంధారి -- చాద్మల్ తండా మీదుగా పిస్కుల్ గుట్ట తండా -- పెద్ద గుజ్జుల్ తండా -- చిన్న గుజ్జుల్ తండా -- లోంక తండా -- దాపు తండా -- బీర్మల్ తండా వరకు రోడ్డు పనులతో పాటు పాటు నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో ప్రజలకు ఎంతో అవసరమైన ఇతర ముఖ్యమైన రోడ్ల నిర్మాణ పనులను కూడా త్వరితగతిన చేపట్టాలని ఎమ్మెల్యే కోరారు.


. . . కాంట్రాక్టుల రద్దు చేసి రీ-టెండరింగ్ చేపట్టాలని విజ్ఞప్తి

పనులు ప్రారంభించకుండా సంవత్సరాల తరబడి కాలయాపన చేస్తున్న కాంట్రాక్టర్ల అగ్రిమెంట్లను రద్దు చేసి, వెంటనే రీ-టెండరింగ్ ప్రక్రియ చేపట్టి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే మదన్ మోహన్ స్పష్టంగా కోరారు. ప్రజల అవసరాల కోసం మంజూరైన నిధులు సకాలంలో వినియోగంలోకి రావాలని, పెండింగ్‌లో ఉన్న రోడ్డు పనులన్నీ త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఈఎన్ సీకి విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే మదన్ మోహన్ వినతులపై సానుకూలంగా



స్పందించిన ఈఎన్ సీ జగదీశ్వర్, పెండింగ్ రోడ్డు పనుల అంశాన్ని పరిశీలించి త్వరలోనే తగిన నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ధర్మపురి ఆలయంలో బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేల ప్రత్యేక పూజలు



ధర్మపురి, బతుకమ్మ : ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయాన్ని బీఆర్ఎస్ పార్టీ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి, బాజిరెడ్డి గోవర్ధన్, బిగాల గణేష్ గుప్తాలు సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు, సిబ్బంది, స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులు వారికి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆశీర్వచనాలు అందజేశారు. స్వామివారి తీర్థప్రసాదాలను అందించి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆశన్నగారి జీవన్ రెడ్డి ఘన స్వాగతం పలికి, ఆతిథ్యం అందించిన ఆలయ అధికారులు, సిబ్బంది, స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

ప్రాశ్చత్య దేశాల్లో సూపర్ బ్రెయిన్ యోగగా గుంజిళ్ళు ప్రసిద్ధి

అంతర్జాతీయ గుంజిళ్ళ ప్రచారకులు అందె జీవన్ రావు

హైదరాబాద్, బతుకమ్మ :పూర్వం పాఠశాలల్లో ఉపాధ్యాయులు విద్యార్థులకు శిక్ష కింద తీయించే గుంజిళ్ళు(పస్కీలు)ప్రస్తుతం ప్రాశ్చత్య



దేశాల్లో సూపర్ బ్రెయిన్ యోగగా ప్రసిద్ధిగాంచాయని అంతర్జాతీయ గుంజిళ్ళ ప్రచారకులు అందె జీవన్ అన్నారు. మంగళవారం న్యూఢిల్లీలో ఈ నెల 2,3 తేదీలలో కౌన్సిల్ ఫర్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసర్చ్ అద్వర్యంలోనిర్వహిస్తున్న అంతర్జాతీయ సదస్సులో రాష్ట్ర అవార్డు గ్రహీత,గుంజిళ్ల అంతర్జాతీయ ప్రచారకులుగా పేరొందిన అందె జీవన్ రావు సూపర్ బ్రెయిన్ యోగా అంశంపై తన పరిశోదన పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తోపుకరణం, ధోర్బీ కరణం అనే పేర్లతో హిందువులు దేవాలయాలలో, ఉతక్ బైరక్, మురా పనిష్మెంట్ అనే పేర్లతో పాఠశాలలో గుంజీళ్లు తీస్తారని, ఈ గుంజీళ్లు సూపర్ బ్రెయిన్ యోగా అనే పేరుతో విశ్వవ్యాప్తమా య్యాయ న్నారు . దీనిని మెదడును చురుకుదనం చేసే వ్యాయామంగా ప్రపంచ వ్యాప్తంగా సాధన చేస్తున్నారని తెలిపారు . సూపర్ బ్రెయిన్ యోగా వలన జ్ఞాఎ కశక్తి మెరుగుపడుతుందని పలు పరిశోధనలు తెలియజే స్తున్నాయని, ఆ పరిశోధనా వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఆయన వివరించారు. గుంజీళ్లను శిక్షగా పరిగణించకుండా, మెదడును చురుకుదనం చేసే వ్యాయామంగా పరిగణించి ప్రార్థన సమయంలో 14 రౌండ్లు సూపర్ బ్రెయిన్ యోగా చేయించడం ద్వారా విద్యార్థి లోకం సమగ్రాభివృద్ధికి దోహదపడవచ్చునని అందె జీవన్ రావు తెలియజేశారు.

ఫర్టిలైజర్ షాప్ నిర్వహణ సవ్యంగా జరగాలని లంచం ఇవ్వాల్సిందే. .

రూ.20 వేల లంచం తీసుకుంటూ

ఏసీబీకి చిక్కిన అగ్రీకల్చర్ ఏఓ



సంగారెడ్డి, బతుకమ్మ: ఫర్టిలైజర్ షాప్ నిర్వహణ సవ్యంగా జరగాలంటే లంచంఇవ్వాలని వేధిస్తున్న మండల వ్యవసాయ అధికారి ఏసీబీకి చిక్కాడు. ముందుగా డిమాండ్చేసినట్లు రూ.10 వేలు తీసుకుని మరో ఇరవై వేల కోసం వేధిస్తున్న అగ్రికల్చర్ ఆఫీసర్అవినీతి నిరోధక శాఖ రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుంది. సంగారెడ్డి జిల్లా సదాశివపేటమండల వ్యవసాయ శాఖాధికారి జి. రమేష్ రూ.20 వేలు లంచం తీసుకుంటుండగా ఆయనకార్యాలయంలో ఏసీబీ పట్టుకుంది. తన పరిధిలోని ఫర్టిలైజర్ నిర్వాహకుడిని రూ.30 లంచండిమాండ్ చేశారు ఏఓ. తన మామ కోసంఅల్లుడు అక్టోబర్ 10న రూ.10 వేలు ఇచ్చారు.మిగిలిన రూ.20 వేలు ఇవ్వాలి లేకపోతే కేసులు, తనిఖీల పేరిట వేధింపులు తప్పవనిబెదిరిస్తుండటంతో బాధితుడి అల్లుడు ఏసిబిని ఆశ్రయించారు మంగళవారం ఏఓ లంచంతీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు

మలబార్‌లో సామాజిక బాధ్యత



నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : మలబార్ గ్రూప్ 34వ వార్షికోత్సవ సందర్భంగా నగరం లోని వినాయక నగర్ ప్రాంతం లో గల అమ్మ వీరుల పార్కులో సామాజిక సేవా కార్యక్రమం లో భాగంగా మంగళవారం ఉదయం మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ స్టోర్ హెడ్ అక్షయ్, షోరూం మేనేజర్ ప్రశాంత్, ఫెరోజ్ ఆధ్వర్యంలో చెత్త సేకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ మలబార్ గ్రూప్ చైర్మన్ ఎం.పీ. అహమ్మద్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. పర్యావరణ బాధ్యత, సామాజిక నిబద్ధత, పారదర్శకత, నైతిక పాలనను తమ వ్యాపార కార్యకలాపాల్లో అంతర్భాగం చేసుకున్నామని, సమాజానికి తిరిగి సేవ చేయడానికి తమ సంస్థ కట్టుబడి ఉందని పేర్కొన్నారు. అందులో భాగంగానే ఈ కార్యక్రమం లో పలుపంచుకున్నమని , దేశవ్యాప్తంగా మలబార్ గ్రూప్‌కు చెందిన 9 వేల పైగా ఉద్యోగులు ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు అని వివరించారు. పర్యావరణ పరిరక్షణ భాగంగా వచ్చే ఏడాది కాలంలో దేశవ్యాప్తంగా సుమారు లక్ష మొక్కలను నాటాలని గ్రూప్ లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు. వ్యవసాయ, పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేలా సంస్థ నిరంతరం సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ మేనేజర్ ఇమ్రాన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎల్ నినో ప్రభావం ఆరుతడి పంటలు సాగు



మాక్లూర్, బతుకమ్మ : మాక్లూర్ మండలంలోని గుంజలి, చిక్లి,కొత్తపల్లి, ధర్మోర గ్రామాల్లో మండల వ్యవసాయ అధికారులు రైతులకు ఆరుతడి పంటల సాగు పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.రైతులు వరికి బదులుగా ఆరుతడి పంటలు జొన్నలు, సజ్జలు,శనగలు మెదలగు పంటలను వేసుకోవాలని వ్యవసాయ శాఖ ఎఈఒ నరేష్ రైతులకు సూచించారు.ఈ సందర్భంగా వ్యవసాయశాఖ అధికారి మాట్లాడుతూ నరేష్ ఎల్నినో ప్రభావంతో భూగర్భ జలాలు తగ్గిపోవడం, విద్యుత్ కొరత ఏర్పడే అవకాశం ఉన్నందువల్ల రైతులు వరి పంట బదులుగా ఆరుతడి పంటలు సాగు చేయడంపై దృష్టి సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచ్ లు రైతుల పాల్గొనారు.

నందిపేటలో ఘనంగా 70వ జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్



నందిపేట్, బతుకమ్మ : నందిపేట మండల కేంద్రంలోని శ్రీ గీతా కాన్వెంట్ హైస్కూల్‌లో 70వ జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ (అండర్-17 బాలురు, బాలికలు) ఘనంగా నిర్వహించారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్, నిజామాబాద్ జిల్లా ఆధ్వర్యంలో శ్రీ గీతా కాన్వెంట్ హైస్కూల్ సహకారంతో నిర్వహించిన ఈ టోర్నమెంట్‌లో నిజామాబాద్ జిల్లాలోని 15 జోన్లకు చెందిన బాలురు, బాలికల జట్లు ఉత్సాహంగా పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నందిపేట మండల విద్యాధికారి అవధూత గంగాధర్ పాల్గొన్నారు. గౌరవ అతిథులుగా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నిజామాబాద్ జిల్లా కార్యదర్శి అలివేలు మంగమ్మ , నందిపేట సబ్ ఇన్‌స్పెక్టర్ కొల్లూరి వినయ్ కుమార్ , సర్పంచ్ యెర్రం లింగం పాల్గొన్నారు..ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశిస్తూ వారు మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, పట్టుదల, జట్టుగా పనిచేసే తత్వాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు.ఈ టోర్నమెంట్ ద్వారా ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను జిల్లా జట్టు ఎంపికకు పరిగణనలోకి తీసుకోనున్నారు.టోర్నమెంట్ విజయవంతానికి సహకరించిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ప్రతినిధులకు, వ్యాయామ ఉపాధ్యాయులకు, ఉపాధ్యాయ బృందానికి, క్రీడాకారులకు, సహకరించిన ప్రతి ఒక్కరికీ నిర్వాహక కమిటీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లొ స్కూల్ కరెస్పాండెంట్ గంగసాగర్,డైరెక్టర్ శోభ, ప్రిన్సిపాల్ గంగ భూషణ్ పాల్గొన్నారు.

జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని వైద్య సదుపాయాలు కల్పించాలి

ఆర్ఎస్పీ డిమాండ్

నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య సదుపాయాలను తక్షణమే అందుబాటులోకి తీసుకురావాలని కోరుతూ రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ (ఆర్ఎస్పీ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి ఆర్ఎంవో కార్యాలయంలో అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆర్ఎస్పీ జిల్లా కార్యదర్శి కటారి రాములు మాట్లాడుతూ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల రక్త పరీక్షలు (బ్లడ్ టెస్టులు) అందుబాటులో లేకపోవడంతో పేద, మధ్యతరగతి రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అనేక పరీక్షల కోసం ప్రైవేట్ ల్యాబ్‌లను ఆశ్రయించాల్సి రావడంతో వేల రూపాయలు ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ఆసుపత్రిలో కార్డియాలజీ (గుండె సంబంధిత) మరియు న్యూరాలజీ (నాడీ సంబంధిత) నిపుణులైన వైద్యులు అందుబాటులో లేకపోవడంతో అత్యవసర వైద్యం అవసరమైన రోగులు సరైన చికిత్స పొందలేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రధానంగా ప్రభుత్వ ఆసుపత్రిలో ఎంఆర్ఐ స్కానింగ్ సదుపాయం లేకపోవడం అత్యంత ఆందోళనకరమని అన్నారు. దీంతో అత్యవసర పరిస్థితుల్లో రోగులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లాల్సి వస్తోందని, అక్కడ వేల రూపాయలు వసూలు చేస్తూ నిరుపేద ప్రజలను ఆర్థికంగా దోచుకుంటున్నారని విమర్శించారు. ప్రభుత్వ ఆసుపత్రులు పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాల్సిన సమయంలో అవసరమైన రక్త పరీక్షలు, ఎంఆర్ఐ సదుపాయం, నిపుణులైన వైద్యులు లేకపోవడం వల్ల రోగుల ప్రాణాలే ప్రమాదంలో పడుతున్నాయని అన్నారు. కాబట్టి ప్రభుత్వం, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు వెంటనే స్పందించి అన్ని రకాల పరీక్షలు,



ఎంఆర్ఐ యంత్రం, అవసరమైన స్పెషలిస్ట్ వైద్యులను నియమించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్పీ జిల్లా నాయకులు పిట్ల నరేష్, గోపాల్ సింగ్ ఠాకూర్ తదితరులు పాల్గొన్నారు.

తెయూలో లో ఖాళీగా ఉన్న పీజీ సీట్లను భర్తీ చేయాలి

బీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు యెండల ప్రదీప్

డిచ్ పల్లి, బతుకమ్మ :
తెలంగాణ యూనివర్సిటీలో ఖాళీగా ఉన్న 125 పీజీ సీట్లను భర్తీ చేయడానికి స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించాలని బీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు ఎండల ప్రదీప్ ఆధ్వర్యంలో వీసీ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగళవారం తెలంగాణ యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ యాదగిరికి వినతి పత్రం అందజేశారు. తెయూలో ప్రతి సంవత్సరం వివిధ కోర్సులలో సీట్లు మిగిలిన అధికారులు భర్తీ చేయడానికి అవకాశం ఉన్న పట్టించుకోవడం లేదని, తెలంగాణ యూనివర్సిటీ ఏర్పాటు చేసిందే గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న విద్యార్థులకు ఉన్నత విద్య అందించాలని, యేటా సీట్లు మిగిలి ఉన్న వాటికి స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించాలని



డిమాండ్ చేశారు. యూనివర్సిటీ ప్రిన్సిపల్ రాంబాబుకు గతంలో వినతి పత్రం ఇచ్చినా ఎటువంటి స్పందన లేకపోవడంతో ధర్నా నిర్వహించినట్లు తెలిపారు. వీసీ సానుకూలంగా స్పందించి త్వరలో సీట్ల భర్తీ నిర్వహిస్తామని



చెప్పడంతో విద్యార్థులు సంతోషం వ్యక్తం చేసి ధర్నాను విరమించారు ఈ కార్యక్రమంలో నాయకులు సందీప్, ప్రశాంత్, నాగమణి.అనూష, సుజన, భాస్కర్, కృష్ణ ప్రసాద్, సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ యూనివర్సిటీలో పీజీ సీట్లను భర్తీ చేయాలి..

డిచ్ పల్లి, బతుకమ్మ : తెలంగాణ విశ్వవిద్యాలయంలో మెయిన్ క్యాంపస్, సౌత్ క్యాంపస్లలో ఖాళీగా ఉన్న సీట్లను స్పాట్ కౌన్సిలింగ్ లేదా స్పెషల్ ఫేస్ అవకాశం ద్వారా సీట్లను భర్తీ చేయాలని తెయూ వైస్ ఛాన్స్ లర్ కి పి డి ఎస్ యూ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ విశ్వవిద్యాలయంలో ఈ విద్యా సంవత్సరం మెయిన్ క్యాంపస్, సౌత్ క్యాంపస్ లో 200 పైగా పీజీ, ఇతర కోర్సుల సీట్లు ఖాళీగా ఉన్నాయని, ప్రతి విద్యా సంవత్సరం వందల సీట్లు మిగిలిపోతున్నాయని ,దీని వలన పేద గ్రామీణ ప్రాంత విద్యార్థులు యూనివర్సిటీ విద్యకు దూరమవుతున్నారనీ , ప్రైవేటు పీజీ కళాశాలలకు స్పాట్ కౌన్సిలింగ్ కి రాష్ట్ర ప్రభుత్వం అనుమతిస్తుందన్నారు. కానీ ప్రభుత్వ యూనివర్సిటీలకు మిగిలిపోయిన సీట్లను భర్తీ చేయడానికి ఎటువంటి అనుమతులు ఇవ్వడం లేదని, వెంటనే రాష్ట్ర ప్రభుత్వాన్ని మిగిలిపోయిన సీట్లను భర్తీ చేయడానికి అనుమతులు ఇవ్వడానికి యూనివర్సిటీ అధికారులు ప్రయత్నాలు చేయాలని, కొన్ని కోర్సులలో 10లోపే సీట్లు భర్తీ అయ్యాయని దీనివలన భవిష్యత్తులో కోర్సులను ఎత్తివేసే అవకాశం ఉందని కావున యూనివర్సిటీ ఉన్న అన్ని కోర్సులను కాపాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెయూ పి డి ఎస్ యూ



నాయకులు నవదీప్, జ్ఞానేశ్వర్, నితిన్,రాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి చంద్రకళ కుటుంబానికి న్యాయం చేయాలి

ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి మాజీ బట్ట వెంకట రాములు

కామారెడ్డి, బతుకమ్మ : కరీంనగర్ జిల్లా శాతవాహన యూనివర్సిటీలో ఎస్సీ దక్కలి సామాజిక వర్గానిక సామాజిక వర్గం నుండి మొదటి తరం విద్యార్థి గా యూనివర్సిటీ స్థాయికి వచ్చిన చంద్రకళ మరణించడం కుటుంబానికి తీరని లోటు ఆ కుటుంబాన్ని న్యాయం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి మాజీ బట్ట వెంకట రాములు డిమాండ్ చేశారు. మంగళవారం కామారెడ్డి ఆర్ అండ్ బి ఎస్ గెస్ట్ హౌస్ కేంద్రంలో ఎమ్మార్పీస్ ఆధ్వర్యంలో కరీంనగర్ లో విద్యార్థి చంద్రకళకు న్యాయం చేయాలని, అలాగే ఆత్మహత్య కారణమైన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వం తరఫున ఎక్స్గ్రేషన్



ఇవ్వాలని అలాగే యూనివర్సిటీ లో ఉద్యోగం తో పాటు 25 లక్షలు ప్రకటించాలని ప్రభుత్వం ప్రభుత్వం ప్రకటించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు అట్టడుగు వర్గాల నుండి ఇప్పుడిప్పుడే ఎదుగుతున్నటువంటి తరుణంలో కోల్పోలోని దెబ్బ మా సామాజిక వర్గాలకు తీరని లోటుగా భావిస్తున్నామని వెంటనే ప్రభుత్వం స్పందించి ఎక్స్గ్రేషన్ చెల్లించ చెల్లించకుంటే పెద్ద ఎత్తున రాష్ట్రవ్యాప్తంగా మందకృష్ణ మాదిగ నేతృత్వంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర మహిళా కార్యదర్శి సత్తి గారి లక్ష్మి, ఎమ్మార్పీఎస్ మహిళా అధ్యక్షురాలు బాణాపురం, లావణ్య, మహిళా జిల్లా ఉపాధ్యక్షురాలు బుజ్జమ్మ, తదితరులు పాల్గొన్నారు.

జీహెచ్ ఎంసీ అసిస్టెంట్ డైరెక్టర్ ఇంటిపై ఏసీబీ దాడులు

హైదరాబాద్, బతుకమ్మ : ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నారనే ఆరోపణల నేపథ్యంలో జీహెచ్ ఎంసీ అసిస్టెంట్ డైరెక్టర్ యాదగిరి ఇంటిపై, కార్యాలయాలపై ఏసీబీ అధికారులు దాడులు చేశారు. మంగళవారం హైదరాబాద్ లోని ఎల్ బీనగర్ లో ఉన్న యాదగిరి నివాసంతో పాటు సూర్యపేట పట్టణంలోని సాయిబాబా ఆలయం సమీపంలో ఉన్న ఆయన ఇంటిలోనూ ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు.

ఈ తనిఖీల్లో యాదగిరికి చెందిన స్థిర, చరస్తుల వివరాలు, భూములు, భవనాలు, బ్యాంక్ ఖాతాలు, ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన పత్రాలను అధికారులు పరిశీలిస్తున్నారు.

సర్ ప్రక్రియపై విపక్షాల ఆరోపణలు హాస్యాస్పదం

బిజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి

నిమ్మల శ్రీనివాస్



వేల్పూర్, బతుకమ్మ :దేశ వ్యాప్తంగా జరుగుతున్న సర్ (ఎస్ఐఆర్)ప్రక్రియలో భాగంగా విపక్షాలు చేస్తున్న ఆరోపణలు చూస్తూ దేశ ప్రజలు నవ్వుకుంటున్నారని, విపక్షాల నిరధార ఆరోపణలు హాస్యాస్పదమని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండలంలోని రామన్నపేట్ లో బాల్కొండ నియోజకవర్గం పార్టీ మండల అధ్యక్షుల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వేల్పూర్ మండల పార్టీ అధ్యక్షులు బేలారి నవీన్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. దేశ వ్యాప్తంగా 13,కోట్ల ఓట్లు తొలగించరని ఆరోపణలలో నిజం లేదని, దేశ ప్రజలని తప్పుదోవ పట్టిస్తున్నారని,అందులో చనిపోయిన వారి ఓట్లు, వివాహం జరిగి ఇతర ప్రదేశాలకు వెళ్లిన వారి ఓట్లు, బ్రతుకుదెరువు కోసం ఇతర ప్రదేశాలలో నివాసం ఉంటున్న వారి ఓట్లు,స్థానికంగా లేక, ఇతర ప్రదేశాలలో ఉంటున్న వారి ఓట్లు, రెండు చోట్ల ఓటు ఉన్న వారికీ, ఒకే దేశం ఒకే ఓటు అని భారత ఎలక్షన్ కమిషన్ నోటీసులు జారీ చేస్తే ప్రతి పక్షాలకు మింగుడు పడడం లేదన్నారు. ఓటు చోరీ అని తప్పుడు ప్రచారం చేస్తూ యువతను తప్పుదోవ పట్టుడ్డామని చుస్తే యువత ఊరుకోదన్నారు. దేశ సరిహద్దు దేశలైన బంగ్లాదేశ్, పాకిస్తాన్ ల నుండి వచ్చిన చొరబాటు దారుల దొంగ ఓట్లు తొలగిస్తే కాంగ్రెస్, దాని మిత్ర పక్షం ఓటు బ్యాంకు కు నష్టం వాటిల్లుతుందన్న అక్కసుతో దేశం లో అల్లకల్లోలం సృష్టిస్తూ బాంగ్లాదేశ్, శ్రీలంక, నేపాల్ దేశం లోలాగా ప్రభుత్వాన్ని కులుద్దామని కుట్రలు పన్నితే ఇక్కడ ఉన్నది నరేంద్రమోడీ ప్రభుత్వం అని మరచిపోవద్దన్నారు. ప్రపంచానికి ఏ యుద్ధం వచ్చిన దాని పరిష్కారం మోడీ నేతృత్వంలోని భారత ప్రభుత్వం దగ్గర ఉందని ప్రపంచ దేశాలు చూస్తున్నాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని కుట్రలు పన్నిన దేశ ప్రజల హృదయాల నుండి మోడీని, బీజెపి పార్టీ ని వేరు చేయలేరన్నారు. ఓటు చోరీ నిజంగా జరిగితే తెలంగాణాలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందా అని ప్రశ్నించారు. ప్రజల విశ్వాసం కోల్పోయిన కాంగ్రెస్ ప్రజల మన్ననలు పొందే సత్తా లేక కుట్రలకు తెరలేపుతుందాన్నారు. దేశ ప్రజలు గమనిస్తున్నారన్నారు. రానున్న రోజుల్లో దేశంలో కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేస్తారన్నారు. ఈ కార్యక్రమం లో బాల్కొండ మండల పార్టీ అధ్యక్షులు అంబటి నవీన్, కమ్మర్ పల్లి మండల అధ్యక్షులు రమేష్ రెడ్డి, మోర్తాడ్ మండల అధ్యక్షులు శివానంద్ రెడ్డి, ముప్కాల్ మండల అధ్యక్షులు సంతోష్ రెడ్డి, ఏర్గట్ల మండల అధ్యక్షులు నాయకుడు గంగారెడ్డి, మెండోరా మండల అధ్యక్షులు ముత్యం రెడ్డి లు పాల్గొన్నారు.

నట్టల నివారణ మందుల పంపిణీ



ఏర్గట్ల,బతుకమ్మ; మండల కేంద్రంలో పశువర్ధక శాఖ ఆధ్వర్యంలో52 దూడలకు ఉచితంగా నట్టల నివారణ మందులు వేయడం జరిగింది. ఇట్టి సందర్భంలో ఏర్గట్ల మండల పశువర్ధక శాఖ అధికారి డాక్టర్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ ఏర్గట్ల మండల పరిధిలోని రైతులు తమ వద్ద ఉన్న దూడలకు ఉచితంగా నట్టల నివారణ మందుల కొరకు ఏర్గట్ల మండల కేంద్రంలోని పశువైద్యశాలలో సంప్రదించగలరని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో డాక్టర్ రాజ్యలక్ష్మి,లైవ్ స్టాక్ అసిస్టెంట్ అధికారి పి, నరేందర్,ఆఫీస్ సబర్ నెట్ వి పుష్ప, ప్రభాస్, ఏర్గట్ల మండల కేంద్రంలోని పాడి రైతులు పాల్గొన్నారు.

తక్కువ సాగు నీటితో పండించే పంటల వైపు రైతులు మొగ్గు చూపాలి.

ఏ ఈ ఓ.డి. స్నేహ



భీమ్‌గల్, బతుకమ్మ :ఎల్‌నినో ప్రభావంతో రానున్న కాలంలో ఉష్ణోగ్రతలు పెరిగి, వర్షపాతం తగ్గడంతో పాటు భూగర్భ జలమట్టాలు పడిపోయే అవకాశం ఉన్నందున తక్కువ సాగునీటితో పండించే పంటల వైపు రైతులు మొగ్గు చూపాలని భీమ్‌గల్ మండల్ అగ్రికల్చర్ ఎక్స్ టెన్షన్ ఆఫీసర్ (ఏ ఈ ఓ)డి. స్నేహ తెలిపారు.మంగళవారం మండలంలోని చెంగల్, బడా భీమ్‌గల్ గ్రామాల్లో ఆమె ప్రత్యేక రైతు సమావేశాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటూ నీటి వినియోగాన్ని తగ్గించే పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు.ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, ఎల్‌నినో ప్రభావం, భవిష్యత్తులో వ్యవసాయ రంగం ఎదుర్కొనే నీటి ఎద్దడి సమస్యలపై రైతులకు అవగాహన కల్పించారు. ఒక ఎకరం వరి సాగుకు సుమారు 30 నుంచి 40 లక్షల లీటర్ల వరకు నీరు అవసరమవుతుందని, వరి సాగులో అధికంగా నీటిని వినియోగించడం వల్ల భూగర్భ జలాలపై ఒత్తిడి పెరుగుతోందని వివరించారు. భవిష్యత్తులో నీటి కొరత తీవ్రతరం కాకుండా ఉండాలంటే రైతులు ఇప్పటి నుంచే పంటల సాగులో మార్పులు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.తక్కువ నీటితో అధిక ప్రయోజనం పొందే పంటలు సాగు చేయాలన్నారు. మొక్కజొన్న, జొన్న, కుసుమ, పెసలు, మినుములు, నువ్వులు వంటి తక్కువ నీటితో సాగు చేసుకునే పంటలను ప్రత్యామ్నాయంగా ఎంచుకోవాలని సూచించారు. ఆయా ప్రాంతాల్లోని నేల స్వభావం, వర్షపాతం, అందుబాటులో ఉన్న నీటి వనరులను బట్టి పంటలను ఎంపిక చేసుకోవాలని తెలిపారు. పంటల వైవిధ్యీకరణే నీటి సమస్యకు పరిష్కారమన్నారు.రైతులు ప్రతి సీజన్‌లో ఒకే రకమైన పంటపై ఆధారపడకుండా పంటల వైవిధ్యీకరణకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆమె కోరారు. తక్కువ నీటి అవసరమయ్యే పంటల సాగు వల్ల నీటి వనరులను కాపాడుకోవడంతో పాటు సాగు ఖర్చులను నియంత్రించుకునే అవకాశం ఉంటుందని వివరించారు. రైతులు నీటి పొదుపు చర్యలు పాటించాలని, పొలాల్లో అవసరానికి మించి నీటిని వినియోగించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.రాబోయే రోజుల్లో వాతావరణ మార్పులను దృష్టిలో ఉంచుకొని రైతులు సంప్రదాయ సాగు విధానాలతో పాటు ఆధునిక వ్యవసాయ పద్ధతులను కూడా అవలంబించాలని, నీటి లభ్యతకు అనుగుణంగా పంటల ప్రణాళిక రూపొందించుకోవాలని ఆమె సూచించారు.రైతులు ఇప్పటి నుంచే అప్రమత్తమై నీటి సంరక్షణకు ప్రాధాన్యత ఇస్తే భవిష్యత్తులో ఎదురయ్యే నీటి ఎద్దడి సమస్యలను కొంతవరకు అధిగమించవచ్చని స్నేహ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

మనసున్న మారాజు మధు శేఖర్



ఆర్మూర్, బతుకమ్మ : ఆపదలో ఉన్న వారికి, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి అండగా ఉండి ఉచిత వైద్యం అందిస్తూ పేదలను ఆదుకుంటున్న మనసున్న మారాజు మధు శేఖర్ పుట్టిన రోజును మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. సమాజంలో వెనుకబడిన, నిరుపేద వర్గాలకు చేయూత సంస్థ అందిస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు. భవిష్యత్తులో డాక్టర్ మధు శేఖర్ ఆధ్వర్యంలో చేయూత స్వచ్ఛంద సంస్థ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి, పేద ప్రజల గుండెల్లో నిలవాలని వారు ఆకాంక్షించారు. అనంతరం డాక్టర్ మధు శేఖర్ ను నాయకులు శాలువాతో ఘనంగా సత్కరించారు.కార్యక్రమంలో జిల్లా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు డి.ఎల్. మాల, మోర్తాడ్ డీఎస్పీ మండల అధ్యక్షుడు ఉమేష్ మహరాజ్, ఎంజెఎస్ మండల అధ్యక్షుడు పాలెపు రాము, ఆయా మండల అధ్యక్షుడు అంగుళి మాలాజీ తదితర బహుజన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పన్నెండేళ్ల బాలుని హత్య కేసులో యువకుడికి జీవిత ఖైదు

. . . సాక్ష్యాల తారుమారు నేరంలో మరో ఎడేళ్ల కఠినకారాగార శిక్ష

బాధిత బాలుని కుటుంబానికి 5 లక్షలపరిహారాని కి సిపార్సు

నిజామాబాద్ పోక్సో కోర్టు స్పెషల్ జడ్జి దారావత్తుర్గా ప్రసాద్

నిజామాబాద్ సిటీ,బతుకమ్మ:పన్నెండుసంవత్సరాల బాలుడిని హత్య చేసిన కేసులో ముద్దాయి బండి నరేందర్ కు జీవిత కారాగారశిక్ష విధిస్తూ నిజామాబాద్ పోక్సో కోర్టు స్పెషల్ జడ్జి దారావత్ దుర్గా ప్రసాద్మంగళవారం తీర్పు చెప్పారు.సాక్ష్యాలు తారుమారు చేసిన నేరంలో మరో ఏడు సంవత్సరాలుకఠిన కారాగార శిక్ష విధించారు. రెండునేరాలలో పదివేల రూపాయల చొప్పున జరిమానా విధించారు. జరిమానా చెల్లించని యెడల అదనంగాఆరు నెలల చొప్పున సాధారణ జైలు శిక్ష అనుభవించాలని జడ్జి తమ తీర్పులో పేర్కొన్నారు. స్పెషల్జడ్జి దుర్గా ప్రసాద్ తీర్పులోని వివరాలు ఈ విధంగా ఉన్నాయి. నిజామాబాద్ జిల్లాబాల్కొండ మండల కేంద్రంలోని పోచమ్మ గల్లీ కి చెందిన బండి నరేందర్ బతుకుతెరువు కోసందుబాయి దేశం వెళ్ళాడు అక్కడ అతనికి సూడాన్, నేపాల్ దేశానికి చెందినవారితో వ్యక్తిగత సంబంధాలుఏర్పడినవి.అతనికి అక్కడ హోమో సెక్సువల్ అలవాటు అయింది.తిరిగి బాల్కొండ వచ్చిన అతనునాగపూర్ గ్రామానికి నివాసులైన దశరథ్ మేకలు మేపే వాడు అందులో కొన్ని మేకలు అమ్మగా 23వేల 800వందలు రూపాయలు రాగా అవి నరేందర్ దగ్గర ఉండటంతో ఆ డబ్బులను చిట్టాపూర్ గ్రామంలో తన అక్కకు ఇచ్చిరావలసిందిగా దశరథ్ కోరాడు.2024 సెప్టెంబర్ 11 న బైక్ పై వెళ్లిన నరేందర్ చిట్టాపూర్ వెళ్లి దశరథ్ అక్క కంచు భాను ను కలిసిమేకలు కొన్నవాళ్లు ఇంకా డబ్బులు ఇవ్వలేదుఇవ్వగానే తీసుకుని వచ్చి ఇచ్చేస్తానని తెలిపి ఆమె పన్నెండు సంవత్సరాల చిన్నకుమారుడిని గణపతులు చూపించుకుని వస్తాననితెలిపి ఆ పన్నెండేళ్ల బాలున్ని కొంత సమయం కురుమ సంఘం గణపతుల మండపం దగ్గర ఉంచిఅక్కడి నుండి బాలున్ని తీసుకుని బాల్కొండ మండలం శివారులోని ఖిల్లా గుట్ట కమాన్దగ్గర బలవంతంగా బాలుని బట్టలు విప్పి లైంగికి దాడి చేశారు. అతను ప్రతిఘటించడంతోబండరాయి తీసుకుని బాలుని తలపై కొట్టి హత్య చేశాడనే నేర అభియోగం కోర్టు నేర న్యాయవిచారణ లో రుజువు అయినట్లు జడ్జి దుర్గా ప్రసాద్ తమ తీర్పులో పేర్కొంటూ హత్యానేరంగానే జీవిత కారాగార శిక్ష, సాక్ష్యాలను తారుమారు చేయడానికి ప్రయత్నాలుచేసినందున మరో ఏడు సంవత్సరాల కఠిన జైలు శిక్ష విధించారు. రెండు శిక్షలు ఏకకాలంలోఅనుభవించాలని తీర్పులో ఆయన తెలిపారు. బాల్కొండ పోలీస్ సర్కిల్ పోలీసుల తరపున అదనపుపబ్లిక్ ప్రాసిక్యూటర్ నరసింహ రెడ్డి ప్రాసిక్యూషన్ నిర్వహించారు.. . . బాలుని బాధిత కుటుంబానికి ఐదు లక్షల రూపాయల పరిహారానికి సిపార్సు పన్నెండుసంవత్సరాల బాలుడు హత్యకు గురై నందున సదరు కుటుంబ సభ్యులకు ఐదు లక్షల రూపాయల పరిహారంఅందజేసే విధంగా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జడ్జి దుర్గాప్రసాద్ నిజామాబాద్జిల్లా న్యాయసేవా అధికార సంస్థ కు సిఫార్సు చేశారు.

ఉచిత నట్టల నివారణ టీకాలను సద్వినియోగం చేసుకోవాలి



రుద్రూర్, బతుకమ్మ న్యూస్ : ఉచిత నట్టల నివారణ టీకాలను పశువుల పెంపకం దారులు సద్వినియోగం చేసుకోవాలని పశువైద్యాధికారి డా. సురేష్ కుమార్ తెలిపారు. రుద్రూర్ మండల కేంద్రంలోని అంబం(ఆర్), సిద్ధాపూర్ గ్రామాలలో మంగళవారం మూడు నెలల లోపు ఆవులకు, దూడలకు, ఉచిత నట్టల నివారణ మందులను పంపిణి చేశారు. ఈ శిబిరంలో 50 దూడలకు ఉచిత నట్టల నివారణ మందుల పంపిణి చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబం గ్రామ సర్పంచ్ కుర్రెపు గంగాధర్, ఉప సర్పంచ్ సాయి ప్రసాద్, సిబ్బంది సాయిరాజ్, పాషా, అటెండర్ గంగారాం ఇంకా పశు పెంపకందారులు పాల్గొన్నారు.

కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్



ఇందల్వాయి, బతుకమ్మ : జలజీవన్, ఉమెన్ ఎంపవర్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో 30 రోజుల కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని మంగళవారం ఎల్లారెడ్డి పల్లీ సర్పంచ్ మతముల సుజాత శేఖర్ ప్రారంభించారు. ఈ మేరకు ఇందల్వాయి మండలం ఎల్లారెడ్డిపల్లి గ్రామంలో కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం గ్రామ సర్పంచ్ మతంల సుజాత శేఖర్, గ్రామ సెక్రెటరీ సంధ్యా ఆధ్వర్యంలో కుట్టు మిషన్ శిక్షణ ప్రారంభించగా ఈ శిక్షణలో 30 మంది గ్రామ మహిళలు ట్రైనింగ్ తీసుకోవడం జరుగుతుందన్నారు, అలాగే జలజీవన్, ఉమెన్ ఎంపవర్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో 30 రోజుల కుట్టు మిషన్ శిక్షణ అనంతరం సర్టిఫికేట్ కూడా ఇవ్వబడుతుందనీ వివరించారు ,అని జలజీవన్, ఉమెన్ ఎంపవర్మెంట్ సొసైటీ జిల్లా కోఆర్డినేటర్ వెంకటలక్ష్మి చెప్పడం జరిగిందన్నారు. ఈ శిక్షణ అనంతరం 50% సబ్సిడీలో కుట్టు మిషన్ ప్రొవైడ్ చేయడం జరుగుతుందనీ వివరించారు, అలాగే శిక్షణ అనంతరం మహిళలకు ప్రభుత్వ ప్రైవేటు రంగంలో సైతం ఉద్యోగాలు కూడా ఇప్పించడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ కుట్టు మిషన్ శిక్షణ కేంద్ర ప్రారంభంలో శిక్షణ ట్రైనరు సవిత , గ్రామ మహిళలు పాలకవర్గం హాజరు కావడం జరిగింది.

కార్పొరేట్ కాలేజీ పేరుతో విద్యార్థులకు మోసం చేస్తున్న రిసోనెన్స్

రిసోనెన్స్ విద్యాసంస్థలకు కొమ్ముకాస్తున్న అధికారులు



నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : నగరంలోని సుభాష్ నగర్ లో గల రిసోనెన్స్ కోచింగ్ సెంటర్ ఎదుట ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా కార్యదర్శి రఘురాం నాయక్ మాట్లాడుతూ రిసోనెన్స్ విద్యాసంస్థలకు నిజామాబాద్ జిల్లా ఇంటర్మీడియట్ నుండి, జిల్లా విద్యాశాఖ నుండి ఎటువంటి అనుమతులు లేకపోయినా స్కూల్, కాలేజ్ అడ్మిషన్ నిర్వహిస్తు విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తూ అడ్మిషన్లు నిర్వహిస్తున్నారన్నారు. కానీ విద్యాశాఖ అధికారులు మాత్రం చోద్యం చేస్తున్నారని, వెంటనే విద్యా శాఖ అధికారు లు స్పందించి విద్యార్థులు తల్లిదండ్రులను మోసం చేయడం తప్పు దోవ పట్టిస్తున్నటువంటి రిసోనెన్స్ విద్యాసంస్థల మీద తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చర్యలు తీసుకోకపోతే మాత్రం భవిష్యత్తు కాలంలో ఆందోళన నిర్వహిస్తామని విద్యా శాఖ అధికారులను హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ నగర నాయకులు కిషోర్, నిరాజ్,సన్ని,బాను,రాంచరణ్, దిలీప్, విష్ణు, టోకు, తదితరులు పాల్గొన్నారు.

జుక్కల్‌లో సర్ పై మేధావులతో చర్చా



జుక్కల్, బతుకమ్మ : ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పై జుక్కల్ నియోజకవర్గ మేధావులు, నాయకులు, కార్యకర్తలతో మాజీ ఎమ్మెల్యే అరుణాతార అధ్యక్షతన చర్చా కార్యక్రమం నిర్వహించారు. ఇటీవల ఢిల్లీలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో సర్, ఓటర్ల జాబితా అంశంపై నిర్వహించిన కార్యక్రమాన్ని ప్రస్తావిస్తూ సర్ పై కాంగ్రెస్ పార్టీ ప్రజలను తప్పుదోవ పట్టించేలా తప్పుడు ప్రచారం చేస్తోందని అరుణాతార ఖండించారు. ఓటర్ల జాబితాను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా సవరించడమే సర్ ఉద్దేశమని పేర్కొన్నారు. ప్రజలు వాస్తవాలను తెలుసుకుని అపోహలకు గురికావద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు రేవన్, జిల్లా మహిళా మోర్చా జనరల్ సెక్రెటరీ రాథోడ్ సునిత, సర్పంచులు కోడే మాధవరావు, రవి, బిచ్కుంద మండల అధ్యక్షుడు షెట్పల్లి విష్ణు, తుకారాం, శ్రీకాంత్, శివాజీ పటేల్, గోనె గంగారం, రామగౌడ్, సంతోష్, నాందేవ్, మొగలుగొండ తదితరులతో పాటు నియోజకవర్గ మేధావులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉచిత బూట్ల పంపిణీ

మద్నూర్, బతుకమ్మ : కామారెడ్డి జిల్లా మద్నూర్ మండల పరిధిలోని తడిహిప్పర్గా గ్రామంలో గల మండల పరిషత్ ఉన్నత ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం తరఫున మంజూరైన ఉచిత బూట్లను మంగళవారం ఘనంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన గ్రామ సర్పంచ్ కంకర్నె అశ్విని సుదర్శన్ కంకర్నె,ఏఏపీసీ చైర్మన్ సునీత గిరి విద్యార్థులకు తమ చేతుల మీదుగా బూట్లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు ప్రభుత్వం అన్ని వసతులను కల్పిస్తోందని, విద్యార్థులందరూ క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లారి కంబ్లె, ప్రముఖ నాయకులు జాదవ్ మారుతి, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



జూదం పేకాట నిర్మూలనకు పోలీసు బృందాలు ఏర్పాటు

24 గంటల జూద నిర్వాహకులపై పోలీసుల నిఘా. . .

జూదంనిర్వహించే స్థావరాలపై ఆకస్మిక దాడులు . . . కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర

కామారెడ్డి, బతుకమ్మ:జూదానికి బానిసైజీవితాలను నాశనం చేసుకోవద్దు.. కుటుంబాల ను రోడ్డున పడేయొద్దు అని కామారెడ్డి జిల్లాఎస్పీ యం. రాజేష్ చంద్ర పిలుపు నిచ్చారు. జూదం జీవితాన్ని చిన్నాభిన్నం చేసేవ్యసనం.. యువత బంగారు భవిష్యత్తును పాడు చేసుకోవద్దు అని సూచించారు. దీపావళి సందర్భంగా జిల్లాలో జూదం. పేకాట కార్యకలాపాలను పూర్తిస్థాయిలో అరికట్టి లక్ష్యంతో నాలుగుప్రత్యేక పోలీసు బృందాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ బృందాలు 24 గంటల పాటు అప్రమత్తంగా ఉంటూ జిల్లావ్యాప్తంగా జూదం నిర్వహించే ప్రాంతాల్లోనిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముందస్తు సమాచారాన్ని సేకరిస్తారు ఎక్కడైనా జూదం, పేకాటనిర్వహిస్తున్నట్లు సమాచారం అందిన వెంటనే సంబంధిత ప్రాంతాలకు చేరుకుని ఆకస్మికదాడులు నిర్వహిస్తాయి అన్నారు. జూదం నిర్వాహకులు, పాల్గొన్న వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటారు అని హెచ్చరించారు. కష్టపడకుండా తక్కువ సమయంలో అధిక మొత్తంలో డబ్బుసంపాదించాలనే అత్యాశతో జూదం కు అలవాటుపడుతున్న కొందరు తమ జీవితాలను (పేకాట), కుటుంబ భవిష్యత్తును ప్రమాదంలోకి పెట్టుకుంటున్నారని తెలిపారు. జూదంలో గెలిచి సులభంగాడబ్బు సంపాదించవచ్చని భ్రమతో కష్టపడి సంపాదించిన సొమ్మును కోల్పోయి అప్పుల ఊబిలోకూరుకు పోతున్నారు, ఈ వ్యసనం కారణం గా కుటుంబంలో కలహాలు, ఆర్థికఇబ్బందులు తలెత్తే కుటుంబాలు విచ్ఛిన్నమయ్యే పరిస్థితులు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు. జుదం సంపాదనకు మార్గం కాదని జీవితాన్ని చిన్నాభిన్నం చేసే వ్యసనంప్రతి ఒక్కరూ గుర్తించాలని సూచించారు. ముఖ్యంగా యువత క్షణికమైన ఆశలకు, అత్యాశకు లోనైజూదానికి బానిస లై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. జూదం (పేకాట)కేసులో పట్టుబడి కేసులు నమోదైతే అవి పోలీసు రికార్డుల్లో నమోదవుతాయి, భవిష్యత్తులోప్రభుత్వ ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకున్నప్పుడు జరిగే పోలీసు వెరిఫికేషన్ గతకేసుల వివరాలు పరిశీలనకు వచ్చే అవకాశం ఉందని, ద్వారా ఉద్యోగ అవకాశాలపై ప్రభావం పడవచ్చు నిహెచ్చరించారు. కేసుల దర్యాప్తులో చట్టప్రకారం వేలిముద్రలు సేకరించి పోలీసురికార్డుల్లో భద్రపరిచే క్షణిక ఆనంద . అవకాశం ఉంటుందని తెలిపారుం కోసంభవిష్యత్తును ఇబ్బందుల్లోకి నెట్టుకోవద్దని యువతకు సూచించారు. జిల్లాలోఎక్కడైనా జూదం, పెకాట ఆడుతున్న లేదా నిర్వహిస్తున్నా ఉపేక్షించేది లేదని, ఆటువంటికార్యకలాపాలపై పోలీసుల నిఘా నిరంతరం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ప్రజలు



తమపరిసర ప్రాంతాల్లో జూదం (ఏకాట) నిర్వహిస్తున్నట్లు గుర్తించినా లేదా సమాచారంతెలిసిన వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ కు లేదా జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్నెంబర్ 8712686133 కు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించేవారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచుతామని భరోసా ఇచ్చారు .జూదం, పేకాట నిర్మూలనలో ప్రజలు కూడా భాగస్వాములై పోలీసులు సహకరించాలని, యువత చెడువ్యసనాలకు దూరంగా ఉంటూ తమ కుటుంబానికి, సమాజానికి మంచి భవిష్యత్తును అందించాలని జిల్లాఎస్పీ విజ్ఞప్తి చేశారు.

ఇందల్వాయి చెరువులో నీరు పుష్కలం..

గ్రామంలో పంటలు మాత్రం నిల్

బీడు వారుతున్న భూములు...

మంచినీటి కాలువలు లేక పంటలు పండటం లేదు

ఇందల్వాయి,బతుకమ్మ :ఇందల్వాయి మండలంలోని అతి పెద్ద చెరువు సుమారు 800 పైచిలుకు ఎకరాలలో ఇందల్వాయి పెద్ద చెరువు ఉన్నప్పటికీ గ్రామంలోని చిన్న సన్న కార్ రైతులకు కనిసం తినడానికి సైతం పంటలు పండే పరిస్థితి లేదని ఇందల్వాయి గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యులు ఎరుకల ప్రసాద్ ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు, గ్రామంలోని ప్రధాన కాలువాలగుండా పిచ్చి మొక్కలు



విపరీతంగా పెరిగి మంచినీరు రావడానికి ఇబ్బందిగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, తక్షణమే చిన్న సన్న కార్ రైతులను దృష్టిలో పెట్టుకొని ఇందల్వాయి చెరువు నుండి పాస్తాగ వరకు సిమెంట్ కాలువను నిర్మించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు, గ్రామంలో ఎన్నో ఏళ్లుగా 14 గ్రామాలకు సంబంధించిన పెద్ద చెరువు ఉన్నప్పటికీ గ్రామంలోని చిన్న సన్న కార్ రైతులకు సాగు నీరు అందక వ్యవసాయ పొలాలు బీడు భూములుగా మారుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, గ్రామంలోని సర్పంచ్ పాలకవర్గ సభ్యులకు వాళ్ళు మార్లు విన్నవించినప్పటికీ ఫలితం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, తక్షణమే జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేఖపల్లి భూపతిరెడ్డి ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించి ఇందల్వాయి గ్రామ రైతులకు ఉపయోగపడే విధంగా సిమెంట్ కాలువలను నిర్మించాలని ఈ సందర్భంగా గ్రామ రైతులు ప్రజలు కోరుతున్నారు

బాధిత కుటుంబాలను పరామర్శించిన బాజిరెడ్డి జగన్

ఇందల్వాయి,బతుకమ్మ :ఇందల్వాయి మండలంలోని ఇందల్వాయి గ్రామంలో ఇటీవల అనారోగ్య రీత్యా మరణించిన వారి కుటుంబ సభ్యులను మంగళవారం టిఆర్ఎస్ నిజామాబాద్ రూరల్ ఇన్చార్జి బాజిరెడ్డి జగన్మోహన్ పరామర్శించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ప్రభుత్వం బి ఆర్ ఎస్ ప్రభుత్వమేనని మళ్లీ కెసిఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని జోస్యం చెప్పారు, కార్యకర్తలు ఆధ్వర్యంలో ఒక సంవత్సరం పాటు ఓపిక పట్టాలని హితవు పలికారు, ఇందల్వాయి గ్రామంలోని గొంగ గంగాధర్ తండ్రి గొంగ నడిపి గంగారం అనారోగ్యంతో మృతిచెందగా బాధిత కుటుంబ సభ్యులను ఆయన పరపర్శించి పార్టీ పరంగా



అండగా ఉంటామని హామీ ఇచ్చారు, అలాగే ఎడపల్లి నడిపి సాయిలు ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా బాధిత కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు, ఆ యొక్క కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసా



కల్పించారు, ఆయన వెంట మాజీ ఎంపిటిసి సుధాకర్,మాజీ ఉప సర్పంచ్ లింగంపల్లి రాజేందర్, సింగిల్ విండో డైరెక్టర్ నామాల గంగాధర్, కుమ్మరి మోహన్, సుకూరు రాజయ్య, తదితరులు పాల్గొన్నారు

అవల్గావ్ గ్రామంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం ప్రారంభం

మద్నూర్ , బతుకమ్మ : మండల పరిధిలోని అవల్గావ్ గ్రామంలో 50 ఏండ్ల సుదీర్ఘ అనుభవమున్న ప్రముఖ ఆయుర్వేద వైద్యులు ప్రకాష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం మంగళవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ వైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ మాన్యబాయి రిబ్బన్ కట్ చేసి అధికారికంగా ప్రారంభించారు.ఈ శిబిరంలో స్థానిక ప్రజలకు, రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, వారికి అవసరమైన ఆయుర్వేద మందులను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయుర్వేద వైద్యులు వై. ప్రకాష్ మాట్లాడుతూ.. ఇంగ్లీష్ (అల్లోపతి) మందుల కంటే ఆయుర్వేద మందులు ఎంతో ఉత్తమమైనవని పేర్కొన్నారు. ఆయుర్వేద వైద్యం



వల్ల ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ (దుష్ప్రభావాలు) ఉండవని, ప్రజలందరూ ఆయుర్వేద వైద్యాన్ని అలవర్చుకోవాలని ఆయన సూచించారు. ఉచిత వైద్య సేవలు అందించినందు కు గాను గ్రామ పాలకవర్గం వైద్య బృందానికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేసింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాన్యబాయి, ఉపసర్పంచ్ విజయ్, ఆయుర్వేద వైద్యులు వై. ప్రకాష్, న్యూట్రిషన్ నిపుణులు సద్దాం, గ్రామ పంచాయతీ కార్యదర్శి సతీష్, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

జవహర్ నవోదయ క్యాంపస్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

క్షేత్రస్థాయిలో పనుల ప్రగతిని పరిశీలించిన కలెక్టర్ ఇలా త్రిపాఠి





నిజామాబాద్ అర్బన్ , బతుకమ్మ : జక్రాన్ పల్లి మండలం కలిగోట్ లో నూతనంగా నెలకొల్పు తున్న జవహర్ నవోదయ విద్యాలయ కొత్త క్యాంపస్ భవన నిర్మాణ ప్రదేశాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠి మంగళవారం క్షేత్రస్థాయిలో సందర్శించారు. జే.వీ.ఎన్ నిర్వహణకు అనువైన పరిస్థితులు, అందుబాటు లో ఉన్న వసతులను నిశితంగా పరిశీలించారు. ఇప్పటివరకు చేపట్టిన పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పనులను నాణ్యతతో వేగంగా జరిపించాలని, విద్యార్థులకు అన్ని వసతులు అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. పనులు చేపట్టే సందర్భంగా ఏవైనా ఆటంకాలు ఎదురవుతున్నాయా అని ఆరా తీశారు. అటవీ శాఖతో పాటు ఇతర అన్ని రకాల అనుమతులు తీసుకున్నామని, ఎలాంటి సమస్యలు లేవని సంబంధిత అధికారులు తెలిపారు. గ్రామీణ ప్రాంత విద్యార్థుల ప్రయోజనార్థం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ విద్యా సంస్థను ఏర్పాటు చేస్తోందని, దీనిని దృష్టిలో పెట్టుకుని నిర్దేశిత గడువు లోపు పనులు పూర్తయ్యేలా చూరవ చూపాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. తరగతి గదులు, డార్మెటరీ, డైనింగ్ హాల్, లైబ్రరీ, బాలబాలికలకు వేర్వేరుగా హాస్టల్ భవనాలు, స్టాఫ్ క్వార్టర్స్ కోసం నిర్మించనున్న భవన సదుపాయాల బ్లూప్రింట్ ను పరిశీలించారు. విద్యార్థులతో పాటు అధ్యాపకులు, సిబ్బందికి తగిన వసతి, బోధనా తరగతుల నిర్వహణ వంటి వాటికి ఇబ్బందులు లేకుండా అవసరమైన సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని ఇంజినీరింగ్ విభాగం అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనులకు అవసరమైన ఇసుక, మొరం నిల్వలకు నిబంధనల మేరకు వెంటదివెంట అనుమతులు మంజూరు చేయాలని స్థానిక రెవెన్యూ అధికారులకు సూచించారు. మిషన్ భగీరథ నీటి వసతి, రోడ్లు, విద్యుత్ వంటి అన్ని వసతులు సకాలంలో అందుబాటులోకి రావాలని, విద్యార్థులు భద్రతకు ప్రాధాన్యత ఉండేలా ప్రహరీ నిర్మాణం చేపట్టాలని దిశానిర్దేశం చేశారు. కనీసం రెండుమూడు వారాలకు ఒక పర్యాయం అయినా క్షేత్రస్థాయి సందర్శన జరుపుతూ, నిర్మాణ పనుల ప్రగతి గురించి తనకు నివేదించాలని ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియకు సూచించారు. కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు ఉన్నారు.

57 సెల్‌ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేసిన పోలీసులు



నిజామాబాద్ క్రైం, బతుకమ్మ :నిజామాబాద్ నగరం లోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ సందర్భాల్లో సెల్‌ఫోన్లు పోగొట్టుకున్న బాధితులకు వన్ టౌన్ పోలీసులు 57 సెల్ ఫోన్ లను రికవరీ చేసి అందించారు. పోగొట్టుకున్న సెల్‌ఫోన్లను గుర్తించేందుకు కేంద్ర ప్రభుత్వ సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా చేపట్టిన ప్రత్యేక చర్యల ఫలితంగా, ట్రేస్ చేయబడిన మొత్తం 57 సెల్‌ఫోన్లను వన్ టౌన్ పోలీసులు రికవరీ చేశారు. మంగళవారం సాయంత్రం , వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్ఓ బి. శ్రీనివాస్ రికవరీ చేసిన 57 సెల్‌ఫోన్లను సంబంధిత బాధితులకు స్వయంగా అందజేశారు.ఈ సందర్భంగా బాధితులు తమ పోగొట్టుకున్న సెల్‌ఫోన్లను తిరిగి పొందడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ వన్ టౌన్ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

విద్యాశాఖలో మద్యం మత్తులో ఓ అటెండర్ వీరంగం

తోటి అటెండర్ లతో గొడవ

నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఒక అటెండర్ మద్యం మత్తులో వచ్చి వీరంగం సృష్టించారని సాటి ఉద్యోగుల ఆరోపణ చేశారు. మంగళవారం సాయంత్రం డిఇఓ కార్యాలయంలో ఉన్న 117 రూమ్ లో మరో 3 అటెండర్ లపై దౌర్జన్యానికి పాల్పడి మీతో ఏమవుతుంది అని, నా ఇష్టం వచ్చినట్టు గా చేస్తా, మీరు ఎవరు చెప్పడానికి అంటూ, బూతు పదజాలాలతో తిడుతూ గొడవకు దిగడం తో వెంటనే అక్కడ ఉన్న పోలీసులు వచ్చి ఆయనను అదుపులోకి తీసుకున్నాట్లు సమాచారం. డ్యూటీలో ఉన్న అటెండర్ తాగి వచ్చి తోటి అటెండర్ లపై గొడవకు దిగడం చాలా దారుణమైన విషయమని ఆ కార్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటన సర్వ శిక్ష అభియాన్ కార్యాలయంలో జరిగిందని, అటెండర్ కు పలువురు నాయకుల సహాయ సహకారాలు, అండ దండలు ఉన్నాయని దాంతోనే అటెండర్ వీరంగం సృష్టించాడని, ఉద్యోగుల సంఘం నాయకులు, సర్వ శిక్ష అభియాన్ లో ఉన్న ఓ ఉద్యోగస్తుడు తాగిన అటెండర్ కు వంతు పాడాంని, ఆ అటెండర్ కు ఉద్యోగ సంఘం నాయకుల అండ దండలు ఉన్నాయని తోటి ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. అటెండర్ కు సహాయ సహకారాలు అందిస్తున్న ఉద్యోగ సంఘం నాయకుల పైన, సహకరిస్తున్న ఉద్యోగస్తులపైన శాఖపరమైన చర్యలు తీసుకొని, ఇటువంటి ఆగడాలు జరగకుండా చూడాలని జిల్లా సమీకృత కార్యాలయంలో ఉద్యోగుల కోరుకుంటున్నారు. ఈ విషయమై జిల్లా విద్యాశాఖ అధికారిని సంప్రదించేందుకు ప్రయత్నించగా అందుబాటులోకి రాలేదు.

విద్యార్థులకు పరీక్ష ఫీజు రుసుం మినహాయించాలి



ఆర్మూర్, బతుకమ్మ : తెలంగాణ రాష్ట్రంలో 'ఎల్ నినో' ప్రభావంతో ఏర్పడిన కరువు పరిస్థితుల దృష్ట్యా, ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలలో ఎస్సెస్సీ, ఇంటర్మీడియట్, డిగ్రీ, పీజీ కోర్సులు చదువుతున్న విద్యార్థులకు పరీక్షా రుసుం మినహాయింపు కల్పించాలని నిజామాబాద్ జిల్లా ఉపా సర్పంచ్ ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్, ఎర్గట్ల మండలం బట్టాపూర్ గ్రామ ఉప సర్పంచ్ మూడ్ దయానంద్ ఆర్మూర్ సబ్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. అసంతరం మూడ్ దయానంద్ మాట్లాడుతూ ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో కరువు పరిస్థితులు నెలకొన్నాయని, తాగునీటి ఎద్దడి తీవ్రంగా ఉందని, రైతులు, వ్యవసాయదారులు, సామాన్య ప్రజలు, అలాగే ఎస్సీ , ఎస్టీ ,వెనుకబడిన తరగతుల, ప్రజలు తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారన్నారు. వారికి జీవనోపాధికి తగిన ఆదాయ వనరులు లేవు, రైతులు ఎటువంటి ఆదాయాన్ని పొందలేకపోతున్నారని ఈ పరిస్థితుల్లో, ప్రభుత్వ ,ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో ఎస్సెస్సీ, ఇంటర్మీడియట్ (ఓపెన్ స్కూల్/కాలేజీలతో సహా), డిగ్రీ, పీజీ కోర్సులు చదువుతున్న విద్యార్థులు ప్రభుత్వ పరీక్షలకు హాజరయ్యేందుకు అవసరమైన పరీక్షా రుసుములను చెల్లించలేని స్థితిలో ఉన్నారన్నారు. ముఖ్యంగా రైతులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన విద్యార్థుల కుటుంబాలు పరీక్షా రుసుములను, అలాగే విద్యా రుసుములను చెల్లించలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత కరువు పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులందరికీ పరీక్షా రుసుములను రద్దు చేయాలని, లేదా కనీసం 50% ఫీజును తగ్గించేలా ప్రభుత్వం తగిన ఆదేశాలు జారీ చేయాలన్నారు. తమ విన్నపాన్ని తెలంగాణ ప్రభుత్వానికి పంపవలసిందిగా కోరారు.

జిల్లా కాంగ్రెస్ నాయకుల కృషితో మాధవ్ నగర్ ఆర్ఓబీకి నిధులు

101.80 కోట్లతో సవరించిన పరిపాలనా అనుమతులు మంజూరు

నిజామాబాద్ కార్పొరేషన్ డీసీసీ అధ్యక్షులు బొబ్బలి రామకృష్ణ



నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ నాయకుల కృషితోనే మాధవ్ నగర్ రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్ఓబీ) నిర్మాణానికి 101.80 కోట్లతో సవరించిన పరిపాలనా అనుమతులు మంజూరయినట్లు నగర డీసీసీ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిచ్‌పల్లి--నిజామాబాద్ రైల్వే స్టేషన్ల మధ్య లెవెల్ క్రాసింగ్ నంబర్ 193 వద్ద నాలుగు వరుసల ఆర్ఓబీ నిర్మాణానికి రూ.101.80 కోట్లతో సవరించిన పరిపాలనా అనుమతులు మంజూరు చేస్తూ నవంబర్ 2, 2026న జీవో ఆర్ టి నం.568 జారీ చేసిందన్నారు. గతంలో రూ.93.12 కోట్లుగా ఉన్న ప్రాజెక్టు వ్యయాన్ని రూ.101.80 కోట్లకు పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయ డం ద్వారా అదనపు నిధుల అనుమతులకు మార్గం సుగమమైందన్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి గత రెండేళ్లుగా అదనపు నిధుల మంజూరు, సవరించిన అంచనాలకు సంబంధించిన పరిపాలనా అనుమతులు పెండింగ్‌లో ఉండటంతో జిల్లా కాంగ్రెస్ ముఖ్యనాయకులు టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర సలహాదారులు సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి ఆర్ వోబి పనులకు నిధులు మంజూరు చేయించారన్నారు. కానీ మన చేతకాని ఎంపీ అరవింద్ తానే ఏదో చేసి నిధులు రప్పించానని చెప్పటం ఎలా ఉందంటే ఎవరికో పుట్టిన బిడ్డను తన బిడ్డే అన్నట్టుందని, ఎంపీ వాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని అన్నారు. తాను కేవలం మాటలు చెప్పడానికే తప్ప చేతలకు పనికిరాని నాయకుడని ఎంపీ అర్వింద్ గుర్తుంచుకోవాలని సూచించారు.

ఉపాధి హామీ పనులను పరిశీలించిన జడ్పీ సీఈవో



మద్నూర్, బతుకమ్మ : కామారెడ్డి జిల్లా డోంగ్లి మండలంలోని లింబూర్ గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపడుతున్న ఫామ్ ఫండ్ పనులను కామారెడ్డి జిల్లా పరిషత్ సీఈవో చందర్ నాయక్ మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన పనుల నాణ్యతను పరిశీలించి, కూలీలతో మాటా డారు. అనంతరం జడ్పీ సీఈవో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని కూలీలకు ఉపాధి హామీ పథకం ద్వారా నిరంతరం పనులు కల్పించాలని అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పని కల్పించి, గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు.ఈ క్షేత్రస్థాయి పరిశీలన కార్యక్రమంలో డోంగ్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి జగదీష్, మద్నూర్ ఉమ్మడి మండల పంచాయతీ అధికారి సత్యనా రాయణ రెడ్డి, ఉమ్మడి మండల ఏపీవో పద్మ, సంబంధిత ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు ,ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

లింబూర్‌లో వృథాగా పోతున్న తాగునీరు

. . . పట్టించుకోని అధికారులు



మద్నూర్, బతుకమ్మ :ప్రజలకు గుక్కెడు తాగునీరు అందించాల్సిన ప్రభుత్వ లక్ష్యానికి క్షేత్రస్థాయిలో గండి పడుతోంది. డోంగ్లి మండలంలోని లింబూర్ గ్రామంలో గత కొన్ని రోజులుగా తాగునీరు యథేచ్ఛగా వృథాగా పోతున్నప్పటికీ, సంబంధిత అధికారులు కన్నెత్తి చూడటం లేదనే విమర్శలు వెల్లువెత్తుతు న్నాయి. విలువైన తాగునీరు డ్రైనేజీల పాలు అవుతున్నా నివారించే నాథుడే కరువయ్యారని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు.మరోవైపు, కొన్ని ప్రాంతాల్లో ఎల్ నినో ప్రభావంతో భూగర్భ జలాలు అడుగంటి, ప్రజలు తాగునీటి కోసం అల్లాడుతున్న పరిస్థితులు స్పష్టంగా కనిపిస్తున్నాయి. నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని ప్రభుత్వం ఒక పక్క కోట్లాది రూపాయలు ఖర్చు చేసి విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో మాత్రం నీటి వృథాను అరికట్టేందుకు అధికారులు తగిన చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు మండిపడుతు న్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, తాగునీరు వృథా కాకుండా చూడాలని గ్రామస్థులు కోరుతున్నారు. సమయానికి బోరు మోటార్లను బంద్ చేసేలా పర్యవేక్షించాలని, నీరు వృథాగా పారకుండా కఠిన చర్యలు చేపట్టాలని లింబూర్ గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

పేకాట స్థావరంపై పోలీసుల మెరుపు దాడి

. . . ముగ్గురు పేకాటరాయుళ్ల అరెస్ట్

. . . నగదు, సెల్‌ఫోన్లు, బైక్‌లు స్వాధీనం

బాన్సువాడ, బతుకమ్మ : బాన్సువాడ మండలం కొత్తబాది గ్రామ పరిధిలోని సంతోష్ నగర్ సమీపంలో పేకాట స్థావరంపై పోలీసులు మెరుపు దాడి నిర్వహించారు. విశ్వసనీయ సమాచారం మేరకు మంగళవారం బహిరంగ ప్రదేశంలో డబ్బులు పెట్టి పేకాట ఆడుతున్న వారిపై పోలీసులు ఆకస్మికంగా దాడి చేశారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న ముగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి పేకాటకు సంబంధించిన రూ.3,200 నగదుతో పాటు రెండు సెల్‌ఫోన్లు, రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.కేసు నమోదు చేసి తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టినట్లు సీఐ తుల శ్రీధర్ తెలిపారు. ప్రజలు ఎవరూ చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడవద్దని పోలీసులు సూచించారు. పేకాటతో పాటు ఇతర అసాంఘిక కార్యకలాపాలు జరుగు తున్నట్లు సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని సీఐ తెలిపారు.